కావలెను
విశాఖ సమాచారమ్
తెలుగు దినపత్రిక
కార్యాలయం నందు పని చేయుటకు
ఆఫీస్ అసిస్టెంట్ కావలెను.
సెల్: 9393949345



VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్



Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.



RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 270 విశాఖపట్నం, 12 ఆగస్టు 2023 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00


## విశాఖ రిసార్ట్‌లో బర్త్ డే పార్టీ

### అంతలోనే విషాదం..!

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వాళ్లంతా స్నేహితులు. వేర్వేరు రంగాల్లో ఉద్యోగాలు చేసుకుంటూ ఉన్నారు. మరి అందులో ఒక స్నేహితుడికి పుట్టినరోజు కావడంతో వేడుకగా జరపాలనుకున్నారు. ఎక్కడెక్కడో ఉన్న వారంతా ఒక్కచోట చేరారు. అందరూ సరదాగా గడిపేందుకు ఓ రిసార్టుకు వెళ్లారు. సంతోషంగా పార్టీ చేసుకున్నారు. స్విమ్మింగ్ పూల్ లో జలకాలాడారు. అంతలోనే స్నేహితుల్లో ఒకడు కుప్పకూలిపోయాడు. కళ్ళముందే విగతజీవిగా మారడంతో వేడుకల ఆనందంలో ఉన్న వారంతా విషాదంలోకి వెళ్లిపోయారు. ఈ షాకింగ్ ఘటన విశాఖపట్నంలో శుక్రవారం (ఆగస్టు 11) చోటుచేసుకుంది.



**రిసార్ట్ లో జరిగిందేంటి?**

విశాఖ దొండపర్తి ప్రాంతానికి చెందిన యువకుల్లో ఒకరికి పుట్టినరోజు. దాసు అనే యువకుడికి పుట్టినరోజు కావడంతో గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసుకునేందుకు స్నేహితులంతా ప్లాన్ చేసుకున్నారు. ఇందులో భాగంగానే భీమిలి బ్యాంకు కాలనీలో అనిల్ రిసార్ట్‌కు వెళ్లారు. 14 మంది స్నేహితులు అంతా ఒక్కచోట చేరి సరదాలలో నిమగ్నమయ్యారు. రిసార్ట్ లో విద్యుత్ షాక్‌తో ధర్మవరపు రాముడు అనే యువకుడు మృతి చెందాడు. స్నేహితులతో బర్త్‌డే పార్టీకి రిసార్ట్‌కు వెళ్లాడు రాముడు. పార్టీ చేసుకుని

(మిగతా 2లో)

## కేంద్రం మరో సంచలనం



### ఐపీసీ, సీఆర్పీసీ సహా 3 చట్టాల రద్దు

బ్రిటీష్ కాలం నాటి చట్టాల అమలుపై దేశంలో అభ్యంతరాలు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్రం ఇవాళ సంచలన నిర్ణయం తీసుకుంది. పార్లమెంటులో ప్రస్తుతం అమల్లో ఉన్న మూడు క్రిమినల్ చట్టాల్ని వెనక్కి తీసుకుంటూ బిల్లుల్ని ప్రవేశపెట్టింది. అంతే కాదు వాటి స్థానంలో మరో మూడు కొత్త చట్టాల్ని తీసుకొస్తామని వెల్లడించింది. ఇవి అమల్లోకి వస్తే ప్రస్తుతం అమల్లో ఉన్న ఐపీసీ, సీఆర్పీసీతో పాటు ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ కూడా రద్దవుతాయి.

దేశంలోని క్రిమినల్ చట్టాలను సమూలంగా మార్చేందుకు వీలుగా కేంద్రం తెచ్చిన మూడు బిల్లుల్ని హెూంమంత్రి అమిత్ షా ఇవాళ లోక్ సభలో ప్రవేశపెట్టారు. ఇండియన్ పీనల్ కోడ్, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్‌లను రద్దు చేసి వాటి స్థానంలో ఈ బిల్లుల్ని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ప్రవేశపెట్టారు. వివాదాస్పద దేశద్రోహ చట్టాన్ని పూర్తిగా రద్దు చేయడం కూడా ఈ బిల్లుల్లో ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే మూకుమ్మడి దాడుల కేసుల్లో మరణశిక్షలు కూడా విధించనున్నారు.

జాతి, కులం, సంఘం, లింగం, పుట్టిన ప్రదేశం, భాష, వ్యక్తిగత విశ్వాసం, మరేదైనా కారణంతో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తుల సమూహం హత్యకు పాల్పడినప్పుడు అటువంటి సమూహంలోని ప్రతి సభ్యునికి మరణశిక్ష విధించేలా ఈ కొత్త

(మిగతా 2లో)

## సాఫ్ట్ సొల్యూషన్స్, అగనంపూడి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సాఫ్ట్ టెక్-సొల్యూషన్స్ వారి ఆధ్వర్యంలో 'చేతిరాత', 'డ్రాయింగ్' పోటిలు మరియు క్విజ్ పోటీలు నిర్వహించ బడుతున్నాయి.

స్థానిక సాఫ్ట్ టెక్ - సొల్యూషన్స్ కంప్యూటర్ శిక్షణ సంస్థలో 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగష్టు-12, శనివారం ఉదయం 10:00 నుండి చేతిరాత మరియు డ్రాయింగ్ పోటీలు నిర్వహిస్తున్నారు. మరియు ఆగష్టు - 14న క్విజ్ పోటి ఉదయం 10:00లకు నిర్వహిస్తున్నారు. LKG -7TH మరియు 8వ తరగతి నుండి ఆపైన తరగతుల వారిని గ్రూపులుగా చేసి పోటీ నిర్వహిస్తున్నట్లు సాఫ్ట్ టెక్-సొల్యూషన్స్ అధినేత పుష్పాల సునీత మరియు సంస్థ మేనేజర్ సూరిశెట్టి ఋషి బాబు




తెలియజేసారు. సాఫ్ట్ టెక్-సొల్యూషన్స్ శిక్షణా సంస్థ, సూర్యచంద్ర డిపార్ట్ మెంట్ ఫస్ట్ ఫ్లోర్, వేప చెట్టు జంక్షన్, స్టీల్ ప్లాంట్ జనరల్ హస్పటల్ రోడ్, అగనంపూడి, విశాఖపట్నం - 46. ఉచిత రిజిస్ట్రేషన్ కోసం 8309653600, 9948134357 నెంబర్ల నందు సంప్రదించగలరు.

## విశాఖలో నడిరోడ్డుపై దగ్ధమైన కారు




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖలోని హనుమంతవాక జాతీయ రహదారిపై సీఎంఆర్ ఫంక్షన్ హాల్ ఎదురు రోడ్లో ఆగి ఉన్న కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. శుక్రవారం రోడ్డు రద్దీగా ఉన్న సమయంలో 'ఒక్కసారిగా కారులో మంటలు చెలరేగడంతో అందరూ అప్రమత్తమయ్యారు. కారులో

(మిగతా 2లో)

## రెచ్చగొట్టే ప్రసంగాలు చెయ్యొద్దంటూ పవన్‌కు విశాఖ పోలీసుల నోటీసులు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నంలోని నోవాటెల్ నుంచి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రుషి కొండ సందర్శనకు బయ ల్దేరారు. ఇక పవన్ రుషికొండ పర్యటనకు పోలీసులు షరతులతో కూడిన అనుమతులు ఇచ్చారు. పవన్ కారుతో పాటు మరో ఏడు కార్లను పోలీసులు అనుమతించారు. నోవాటెల్ నుంచి రుషికొండకు 10 కిలోమీటర్ల దూరం ఉండగా జనసేన కార్యకర్తలు, అభిమానులతో కలిసి ర్యాలీగా రుషికొండకు వెళ్తున్నారు పవన్



కళ్యాణ్. మరోవైపు పవన్ పర్యటిస్తున్న మార్గంలో బ్యారికేడ్లు ఏర్పాటు చేశారు పోలీసులు. జోడుగుళ్లపాలెం

(మిగతా 2లో)

## బీజేపీ నేత దారుణ హత్య



లక్నో, ఆగస్టు 11: ఉత్తరప్రదేశ్‌లోని మొరాదాబాద్‌లో గురువారం సాయంత్రం (ఆగస్టు 11) ఈ ఘటన దారుణ ఘటన చోటుచేసుకుంది. వాకింగ్‌కు వెళ్లిన బీజేపీ నేత అనూజ్ చౌదరి దారుణ హత్యకు గురయ్యాడు. బైక్‌పై వచ్చిన ముగ్గురు గుర్తు తెలియని దుండగులు ఆయనను తుపాకీతో కాల్చి చంపారు. అనంతరం పరారయ్యారు. నగరంలోని మజోలా ప్రాంతంలో శుక్రవారం జరిగిన ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు అక్కడ ఉన్న కెమెరాలో రికార్డు అయ్యాయి.

**అసలేం జరిగింది?**

బీజేపీ నేత అనూజ్ చౌదరి తన సోదరుడితో కలిసి గురువారం సాయంత్రం పార్కుకు వాకింగ్‌కు వెళ్లాడు. ఇంటి నుంచి బయలుదేరి బయటికి వెళ్లిన వీరిపై ముఖానికి మాస్కులు ధరించిన ముగ్గురు వ్యక్తులు బైక్‌పై వచ్చి అకస్మిక దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో చౌదరిపై దుండగులు పలుసార్లు కాల్పులు జరిపారు. కిందపడిపోగానే మరో రెండు సార్లు కాల్చి పరారయ్యారు. తీవ్రంగా గాయపడిన ఆయనను నగరంలోని బ్రైట్‌స్టార్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృత దేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు నలుగురు నిందితులపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. రాజకీయ కక్షల కారణంగానే హత్య జరిగిందని కుటుంబ సభ్యులు ఆరోపించారు. ప్రత్యర్థులే హత్యకు పాల్పడ్డారని అనుజ్ చౌదరి కుటుంబం ఆరోపించింది. కాగా అనుజ్ చౌదరి స్థానిక రాజకీయాల్లో చురుగ్గా ఉండేవారు. 2021లో సంభాల్‌కు చెందిన అసమోలి నుంచి పోటీ చేశాడు. అయితే ఈ ఎన్నికల్లో అతను కేవలం 10 ఓట్ల తేడాతో ఓడిపోయాడు. అనూజ్ ప్రస్తుత బ్లాక్ చీఫ్ (అస్మోలీ) సంతోష్ దేవిపై అవిశ్వాస తీర్మానానికి సిద్ధమవుతున్నాడు. ఈ నేపథ్యంలో చౌదరి హత్య కావడం పలు వివాదాలకు

(మిగతా 2లో)

## దేశ చరిత్రలో ఇలాంటి పథకం మరెక్కడా లేదు

**అమలాపురం/అమరావతి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్ శుక్రవారం డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం మండలం జనుపల్లిలో పర్యటించారు. ఈ సందర్భంగా నాలుగో విడత వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం కింద పొదుపు మహిళల ఖాతాల్లో వడ్డీ డబ్బును సీఎం జగన్ జమ చేసారు. అమలాపురంలో సీఎం వైఎస్ జగన్ బటన్ నొక్కి నేరుగా నగదు జమ చేసారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హత గల 9.48 లక్షల స్వయం సహాయక సంఘాల్లోని 1,05,13,365 మంది అక్కచెల్లెమ్మలు బ్యాంకులకు చెల్లించిన రూ.1,353.76 కోట్ల వడ్డీని రీయింబర్స్ చేస్తూ వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నారు. వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం కింద ఇప్పటివరకు అందించిన మొత్తం సాయం రూ.4,969.05 కోట్లు అవుతుంది. పేద అక్కచెల్లెమ్మలకు సాధికారత కల్పిస్తూ వారు చేస్తున్న వ్యాపారాలకు ఊతమిచ్చేలా సున్నా వడ్డీకే రుణాలు అందించి, వారి జీవన ప్రమాణాలను ప్రభుత్వం మెరుగుపరుస్తున్న సంగతి తెలిసిందే.



ఈ క్రమంలో బ్యాంకు రుణాలు సకాలంలో చెల్లించిన పొదుపు సంఘాల్లోని పేదింటి అక్కచెల్లెమ్మల మీద వడ్డీ భారం పడకుండా వారి తరపున ఆ భారాన్నీ వైఎస్సార్ సున్నా వడ్డీ కింద నేరుగా పొదుపు సంఘాల బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వం జమ చేస్తోంది.

అక్కచెల్లెమ్మలు వారి కాళ్ల మీద వారు నిలబడేలా, వారి జీవనోపాధి మెరుగుపడేలా, బహుళజాతి దిగ్గజ కంపెనీలు, బ్యాంకులతో ఒప్పందాలు చేసుకుని వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ కాపు నేస్తం, వైఎస్సార్ ఈబీసీ నేస్తం, వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ సున్నా వడ్డీ పథకాలతో సుస్థిర

(మిగతా 2లో)

## రూ.1.92 కోట్లతో కళ్యాణ మండపం నిర్మాణానికి శంకుస్థాపన చేసిన నగర మేయర్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మౌలిక వసతుల కల్పనలో జగనన్న ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె 2వ జోన్, 11వ వార్డు పరిధిలోని ఆరిలోవ దుర్గమ్మ గుడి వద్ద కళ్యాణ మండపం నిర్మాణానికి శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ఆరిలోవ ప్రాంత ప్రజలకు ఉపయోగపడే విధంగా సుమారు 1000 మంది కెపాసిటీ కలిగిన మూడంతస్తుల కళ్యాణమండపం నిర్మాణానికి రూ.192 లక్షలతో శంకుస్థాపన చేస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో విశాఖ నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దడంతోపాటు ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులు, సంక్షేమ పథకాలు తీర్చడంలో ముందున్నామన్నారు. ఇప్పటికే ఆరిలోవ ప్రాంత అభివృద్ధికి కోట్లాది రూపాయలు వెచ్చించడం జరిగిందని, ఇంకా ఎంతో అభివృద్ధి చెందవలసి ఉందని పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు జి. శ్రీనివాసరావు, జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, జివిఎంసి ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపీ వైద్యులకు ఆయుర్వేద అవగాహన

**ఉత్తరాంధ్ర జిల్లాలలోని ఆర్ఎంపీ, పీఎంపీ, ఎల్ఎల్ఎం వంటి ప్రైవేట్ గ్రామీణ వైద్యులకు ఆయుర్వేద వైద్యంలోని కొన్ని ప్రధాన అంశాలపై అవగాహన కల్పించేందుకు, చర్చించేందుకు ఈనెల 13వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటలకు విశాఖ నగరంలోని విశాఖ సమాచారమ్ దినపత్రిక కార్యాలయం మొదటి అంతస్థులో గల సమావేశ మందిరంలో సదస్సు ఏర్పాటు చేసినట్లు గంగోత్రి హెర్బల్స్ మేనేజింగ్ డైరెక్టర్ శర్మ ఎస్. ఆకెళ్ల, ఆ సంస్థ విశాఖ నగర ప్రతినిధి కొప్పల రామ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.**



**మధుమేహ రోగులు, నిరంతరం జలుబుతోనూ, ఊపిరితిత్తుల సమస్యలతోనూ బాధపడేవారికి ఖచ్చితమైన వైద్యం ఎలా చేయాలో, ఎటువంటి మందులు వినియోగించాలో తెలియజేసేందుకు, ఆర్ఎంపీ వైద్యుల సందేహాలకు విస్తృతమైన సమాధానాలు ఇచ్చేందుకు ప్రఖ్యాత ఆయుర్వేద వైద్యులు డాక్టర్ సుధీర్ జోషి ఈ కార్యక్రమంలో పాల్గొంటారని రామ్‌కుమార్ తెలియజేశారు. నగరంలోని, చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన ఆయుర్వేద వైద్యులు, ఆయుర్వేద వైద్యం పట్ల ఆసక్తి కలిగిన వారు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనాలనుకునేవారు 9393949345 నెంబరుకు వాట్సాప్ ద్వారా తమ వివరాలు ముందుగా పంపితే అవకాశం కల్పిస్తామని వారు తెలిపారు.**

## (మొదటి పేజీ తరువాయిలు)

### విశాఖ రిసార్ట్‌లో బర్త్ డే పార్టీ

స్విమ్మింగ్ పూల్ లో స్నానం చేశారు.

ఆ తర్వాత పూల్ బయటకు వచ్చి తడిసిన బట్టలతో విద్యుత్ లైట్ పోల్‌ను పట్టుకున్నాడు రాముడు. అప్పటికే జోరున వర్షం కూడా కురిసింది. పోల్‌ను పట్టుకున్న వెంటనే కుప్పకూలిపోయాడు. ఏం జరిగిందో తెలుసుకునే లోపు రాముడు స్పృహకోల్పోయాడు. స్నేహితులు హుటాహుటిన బాధితుడిని ఆసుపత్రికి తరలించగా అప్పటికే రాముడు ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు ధృవీకరించారు. రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని భీమిలి మార్చురీకి తరలించారు. అప్పటి వరకూ సరదాగా తమతో గడిపిన రాముడు మృతితో స్నేహితులు విషాదంలో మునిగిపోయారు. మృతుడి కుటుంబం కన్నీరు మున్నీరై విలపించింది.

### కేంద్రం మరో సంచలనం

బిల్లులు అవకాశం కల్పించబోతున్నాయి. యావజ్జీవ కారాగార శిక్ష లేదా ఏడేళ్ల కంటే తక్కువ కాకుండా జైలు శిక్ష, జరిమానా కూడా విధించేలా ఐపీసీ స్థానంలో రాబోతున్న కొత్త బిల్లు భారతీయ న్యాయ సంహిత అని పేర్కొంది.

ఎన్నికల సమయంలో ఓటర్లకు లంచం ఇస్తే ఏడాది జైలు శిక్ష పడే నిబంధన కూడా ఇందులో ఉంది. ఇతర ప్రతిపాదిత శిక్షల్లో సామూహిక అత్యాచారానికి 20 సంవత్సరాల జైలు నుండి జీవిత ఖైదు, మైనర్‌పై అత్యాచారానికి మరణశిక్ష కూడా ఉన్నాయి. కొత్తగా రాబోయే చట్టాల్లో నేర పరిశోధన, చలాన్ల విధింపు ప్రక్రియ వీడియో గ్రాఫ్ చేస్తారు. ఎక్కడి నుండైనా ఇ-ఎఫ్ఐఆర్ నమోదు చేసే అవకాశం కల్పిస్తారు. పరారీలో ఉన్న వారిని కూడా విచారించే అవకాశం కల్పిస్తారు. ఇలాంటి కేసుల్లో 90 రోజుల్లో ఎఫ్ఐఆర్ అప్ డేట్ చేయడం తప్పనిసరి. ఈ మూడు బిల్లులను పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి పంపుతామని అమిత్ షా తెలిపారు.

కోర్టులకు వెళ్లాలంటేనే ప్రజలు భయపడుతున్నారని, కోర్టులకు వెళ్లడమే శిక్షగా భావిస్తున్నారని అమిత్ షా అన్నారు. భారతీయ న్యాయ సంహితతో పాటు క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సీఆర్పీసీ) స్థానంలో భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, భారతీయ సాక్ష్యం చట్టం స్థానంలో భారతీయ సాక్ష్య బిల్లును కూడా ప్రవేశపెట్టారు. 7 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ జైలు శిక్ష విధించే సెక్షన్లన్నింటి కింద కేసుల ఫోరెన్సిక్ బృందం నేరస్థలానికి వెళ్లడం తప్పనిసరి చేస్తామని అమిత్ షా చెప్పారు.

వివాదాస్పద దేశద్రోహ చట్టం రద్దు చేశామని, సెక్షన్ 150 దీని స్థానంలో అమలవుతుందన్నారు.

### రెచ్చగొట్టే ప్రసంగాలు చెయ్యొద్దంటూ పవన్‌కు విశాఖ పోలీసుల నోటీసులు

దగ్గర పోలీసులు భారీగా పోలీసులు మొహరించారు. రుషికొండను రోడ్డు మీద నుంచి చూసేందుకు పవన్‌కు అనుమతులు ఇవ్వగా ఆయన రోడ్డు మీద నుంచి చూస్తారా? లేక పైకి వెళ్తారా? అన్నది ఇప్పుడు ఉత్కంఠగా మారింది.

పవన్‌కు పోలీసుల నోటిసులు

నిన్న జరిగిన వారాహి యాత్రలో పవన్ కళ్యాణ్ రెచ్చగొట్టే ప్రసంగాలు చేశారంటూ విశాఖ పోలీసులు ఆయనకు నోటీసులు జారీ చేశారు. పోలీసుల నోటీసుల్లో 3 సూచనలతో పాటు మరో 3 అదేశాలు ఉన్నట్లు తెలుస్తోంది. వాటిని ఫాల్లో అవ్వాల్సిందేనని పోలీసులు ఆ నోటీసులో ప్రస్తావించారు. దీంతో ప్రస్తుతం విశాఖపట్నంలో టెన్షన్ నెలకొంది. నోవాటెల్ హోటల్ దగ్గర హైటెన్షన్ వాతావరణం నెలకొంది. అలాగే పవన్ కారును ర్యాలీగా ఫాలో అవుతున్నారు జనసేన కార్యకర్తలు, అభిమానులు.

అసలు ఇంతకీ జనసేనాని పవన్ కళ్యాణ్‌కి విశాఖ పోలీసులు ఇచ్చిన నోటీస్‌ల్లో ఏముందంటే వారాహి యాత్రలో భాగంగా రెచ్చగొట్టే ప్రసంగాలు చెయ్యొద్దని, నిరాధార ఆరోపణలు చెయ్యొద్దని, వర్గవిభేదాలు సృష్టించే వ్యాఖ్యలొద్ద ని సూచించారు. అలాగే జనసేన పార్టీ తరపున ఏర్పాటు చేసే ప్రోగ్రామ్స్ షెడ్యూల్ ముందేగానే చెప్పాలని, శాంతికి విఘాతం కలిగించబోమని హామీ ఇవ్వాలని, పోలీసు నిబంధనలు ఫాలో అవ్వాలని విశాఖ పోలీసులు పేర్కొన్నారు.

### బీజేపీ నేత దారుణ హత్య

దారితీస్తోంది. మృతుడు అనూజ్ చౌదరితో ప్రస్తుతం జైలులో ఉన్న మోహిత్ చౌదరి, అతని సోదరుడు అమిత్ చౌదరికి కూడా విభేదాలు ఉన్నాయి. ఇక సంతోష్ దేవి భర్త ప్రభాకర్, అమె కుమారుడు అనికేత్ చౌదరితో సహా నలుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. గతంలోనే చౌదరి తనకు ప్రాణహాని ఉందని పోలీసుల భద్రత కోరాడు. అయితే బీజేపీ అగ్రనేతలతో ఉన్న సాన్నిహిత్యం కారణంగా అప్పట్లో చౌదరికి భద్రత కల్పించారు. అయితే ఆ తర్వాత ప్రత్యర్థులతో అనూజ్‌కు రాజీ కుదరడంతో ఆ భద్రతను ఉపసంహరించుకుంది.

### దేశ చరిత్రలో ఇలాంటి పథకం మరెక్కడా లేదు

ఆర్థికాభివృద్ధికి వైఎస్ జగన్ ప్రభుత్వం బాటలు వేసింది.

ప్రభుత్వం చొరవ తీసుకుని బ్యాంకులతో మాట్లాడి వడ్డీరేట్లు తగ్గింపచేయడంతో అక్కచెల్లెమ్మలపై రూ.1,224 కోట్ల మేర వడ్డీ భారం తగ్గింది. దీంతో ఏటా రూ.30 వేల కోట్లకు పైగా రుణాలు అందుకుని వ్యాపారాలు అభివృద్ధి చేసుకుంటూ రుణాల రికవరీలో సైతం 99.67 శాతంతో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచి అక్కచెల్లెమ్మలు ఆర్థిక పరిపుష్టిని సాధించారు.

ప్రభుత్వ సహకారంతో పశువుల కొనుగోలు, కిరాణా దుకాణాలు, వస్త్ర వ్యాపారాల వంటివి చేసుకుంటున్న 16,44,029 మంది అక్కచెల్లెమ్మలకు నెలకు రూ.7,000 నుంచి రూ.10,000ల వరకు అదనపు ఆదాయం. అమూల్‌తో ఒప్పందం కారణంగా మార్కెట్‌లో పోటీ పెరిగి లీటర్ పాలపై రూ.20 వరకు అదనపు ఆదాయం కూడా లభిస్తోంది.

కార్యక్రమం అనంతరం అమలాపురానికి వచ్చి అక్కడి నుంచి తాడేపల్లిలోని నివాసానికి సీఎం జగన్ చేరుకున్నారు.

### విశాఖలో నడిరోడ్డుపై దగ్ధమైన కారు

షార్ట్ సర్క్యూట్ ఈ ప్రమాదాని కారణమని భావిస్తున్నారు. అగ్నికీలలు ఎగసిపడటంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ అల్లుకుంది. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## టిడ్కో గృహ నిర్మాణ పనుల పరిశీలనా కార్యక్రమములో పాల్గొన్న టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈ రోజు ఏ.పి.టిడ్కో ఛైర్మెన్ జమ్మాన ప్రసన్న కుమార్ పర్యటనలో భాగముగా భానోజీతోట,అచ్చం నాయుడు లోవ, పెద గంట్యాడ బి.సి.కాలనీలో మూలగడ లే అవుట్‌లలో ఇంజనీరింగ్ అధికారులతో కలిసి తుది దశ నిర్మాణ పనులు మరియు ఆయా ప్రాంతాలకు సంబంధించి పూర్తి స్థాయిలో మంచి నీటి సరఫరా అందించే విధముగా పనులను టిడ్కో ఇంజనీరింగ్ మరియు మునిసిపల్ వాటర్ సప్లై అధికారులతో కలిసి సంయుక్తంగా పనుల పరిశీలనా కార్యక్రమములో పాల్గొనడం జరిగింది.

తదుపరి ఆయా ప్రాంతాలలో నిర్మిస్తున్న వై.యెస్.ఆర్ జగనన్న నగర్ జంత్రీ గృహ సముదాయాలను టిడ్కో ఇంజనీర్లతో కలసి పరిశీలించి పూర్తి స్థాయి సదుపాయాలతో పాటు మౌళిక సదుపాయలైన వాటర్ సప్లై, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్లు, గ్రీనరీ ఎలెక్ట్రిఫికేషన్ మరియు మురుగు కాలువలు ఏర్పాటు చేస్తూ చక్కటి పర్యావరణములో ఈ రెండు నెలల్లో ఇళ్ళు అందజేసే విధముగా కార్యాచరణను రూపొందించాలని అధికారులకు తెలపడమైనది.

అనంతరం నిర్మాణంలో ఉన్నటువంటి ప్రాంతాలలో గృహ సముదాయాలను పరిశీలించిన తరువాత ప్రాజెక్ట్‌లలో మిగిలిన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి మరియు లబ్దిదారులకు అందజేత అనేటటువంటి విషయాలపై విలువైనటువంటి సూచనలను సంబంధిత అధికారులకు ఇవ్వడం జరిగింది. అనంతరం టిడ్కో హౌసింగ్ లబ్ధిదారులకు బ్యాంకుల ద్వారా ఋణ సదుపాయం కల్పించే విషయంలో మెప్మా డిపార్ట్మెంట్ వారు, డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ ఆఫ్ బ్యాంక్ లింకేజ్ మరియు టిడ్కో సి.ల్.టి.సి అందరూ సమనవ్యయము చేసుకొంటూ లబ్దిదారులకు ఋణ మంజూరులో తమ వంతు కృషి చేయాలని కోరడమైనది.

ఈ కార్యక్రమములో టిడ్కో సూపరింటెండెంట్ ఇంజనీర్ డి.నరసింహ మూర్తి, ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ సుధాకర్, మునిసిపల్ వాటర్ సప్లై అధికారులు, అసిస్టెంట్ ఇంజనీర్స్ మరియు కాంట్రాక్టింగ్ ఏజెన్సీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## మహిళా సాధికారతే లక్ష్యంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి :కె కె రాజు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరచడంతో పాటుగా మహిళా సాధికారతే లక్ష్యంగా ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు పేర్కొన్నారు. డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు వరుసగా నాలుగో ఏడాది వై.యస్.ఆర్ సున్నా వడ్డీ పథకంపై హర్షం వ్యక్తం చేస్తూ విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు ఆధ్వర్యంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసారు.

ఈ సందర్భంగా కె.కె.రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప యాత్రలో ప్రజల కష్టాలను నేరుగా తెలుసుకున్నారని దానికనుగుణంగా నేడు పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి మహిళా సాధికారత, మహిళా అభ్యున్నతికి పాటు పడుతున్నారని ఈ క్రమంలో జగన్ గారు చిత్తశుద్ధితో రాష్ట్ర ప్రజల ప్రయోజనాల గురించి సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పని చేస్తుంటే చంద్రబాబు నాయుడు సంక్షేమ పథకాలను నిలిపివేసేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. సంక్షేమ పథకాలను అడ్డుకునేందుకు తనకు అనుకూలంగా ఉన్న పత్రికలను వాడుకుంటూ ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డిపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

టిడిపి నాయకులకు 2019లో ప్రజలు ఇచ్చిన తీర్పును ఒకసారి గుర్తు చేసుకోవాలని అన్నారు. చంద్రబాబు ప్రతిపక్ష హోదాలో హుందాగా ఉండాలని లేనిపక్షంలో రానున్న ఎన్నికల్లో ప్రతిపక్ష హోదా కోల్పోవాల్సి వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస రావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, కార్పొరేటర్లు కె.అనిల్ కుమార్ రాజు, సాడి పద్మారెడ్డి,ఆళ్ల లీలావతి, శ్రీనివాసరావు, పి. ఉషశ్రీ, రెయ్యి వెంకట రమణ,బర్కత్ అలి, కె.వి.యన్ శశికళ, కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, వార్డు అధ్యక్షులు పైడి రమణ, పీలా వెంకటలక్ష్మి,జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ కె.వి బాబా,డైరెక్టర్లు పైడి శ్రీను, లబ్ధిదారులు, డైరెక్టర్లు,సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు & సభ్యులు,సచివాలయం కన్వీనర్లు,గృహ సారథులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నా భూమి నా దేశంలో భాగంగా శిలాఫలకాలు ఆవిష్కరణ





**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు అనుసరించి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు యలమంచిలి మున్సిపాలిటీలో రైల్వే స్టేషన్ రోడ్డులో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నాడు ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ లో కార్యక్రమంలో భాగంగా నా భూమి-నా దేశం, నా మట్టి నేల తల్లికి నమస్కారం వీరులకు వందనం అనే సందేశంతో మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి, ఎమ్మార్వో ఎస్.రాణిఅమ్మాజీ, ఇంచార్జ్ మున్సిపల్ కమీషనర్ కె. వీరయ్య, ఎమ్ ఈ ఓ వన్ మీనాక్షి లు శిలాఫలకాలను ఆవిష్కరించారు. తదుపరి ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి సందేశాలను వినిపిస్తూ ప్రతిజ్ఞ చేసి, యలమంచిలి పట్టణానికి చెందిన కొప్పిశెట్టి అచ్చెన్న అనే స్వాతంత్ర్య సమరయోధునిని సన్మానించారు. యలమంచిలి మండలంలో జంపపాలెం, తురంగలపాలెం,రుక్మిణీపురం గ్రామాల్లో ఎంపిపి బోదెపు గోవింద్, ఎంపిడిఓ అప్పల నాయుడు, ఎమ్ ఈ ఓ అరుణ్ కుమార్, రూరల్ ఎస్సై కె.సన్నిబాబు, ఎ ఈ సోమశేఖర్, వైస్ ఎంపిపి ఎస్.ఉమలు పాల్గొని శిలాఫలకాలను ఆవిష్కరించి మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో యలమంచిలి మున్సిపల్ వైస్ చైర్మన్లు గుప్తా, నాగేశ్వరరావు, మున్సిపల్ మ్యానేజర్ ప్రభాకర్ రావు, టిపిఓ శ్రీలక్ష్మి, ఆర్ ఐ గోవింద్, మెప్మా సిఎమ్ఎమ్ పద్మావతి, గోవింద్, ఆర్ డబ్ల్యూఎస్ మానస, వెలుగు ఏపీఎం రాణి, సర్పంచ్లు ఏళ్లపు శ్రీరాములు, తోకల రాజు, మరిసా అప్పారావు, చమండక శాంతి , భీముని అప్పారావు, కళ్ళ సీతారామయ్య, ప్రసాద్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## పద్మనాభంలో నా భూమి - నా దేశం కార్యక్రమం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నా భూమి-నా దేశం-నేల తల్లికి నమస్కారం-వీరులకు వందనం కార్యక్రమంలో భాగంగా పద్మనాభం మండలం రేవిడి, వెంకటాపురం, బి.ఆర్. తానవలస, బుద్ధివలస గ్రామ పంచాయతీల వద్ద సామూహిక కృతజ్ఞత కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో శిలాఫలక ఆవిష్కరణ, మొక్కలు నాటుట, మాతృ దేశ మట్టి సేకరణ మొదలగు కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు కే.రాంబాబు, జడ్పీటిసి సభ్యులు గిరిబాబు, కోరాడ లక్ష్మణ్ రావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి యం.విజయ కుమార్, సర్పంచులు, యం.పీ.టి.సి.లు మరియు ఇతర మండల అధికారులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

శనివారం 12-08-2023
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం వర్షరుతువు
అధిక శ్రావణ మాసం

పంచాంగం

తిథి : బ. దశమి ఉ. 07.26
నక్షత్రం : రోహిణి ఉ. 07.30
వర్జ్యం : ప. 01.21 ల 03.00

## ఎస్ఇటి లేఅవుట్‌ను సందర్శించిన కలెక్టర్, జాయింట్ కలెక్టర్



**కాకినాడ , (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నవరత్నాలు - పేదలందరికీ ఇళ్లు పథకం కింద సామర్లకోట ఈఎస్‌టి లేఅవుట్‌లో జరుగుతున్న గృహ నిర్మాణ, మౌలిక సదుపాయాల కల్పన పనులను శుక్రవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి త్వరలో స్థానిక ఈ ఎస్ టి లేఅవుట్ లో జరిగే సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమానికి వస్తున్న నేపథ్యంలో ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, లేఅవుట్‌లో జరుగుతున్న మౌలిక సదుపాయాల కల్పన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం గృహ నిర్మాణ లబ్దిదారులకు అందిస్తున్న సహాయంతో తమ ఇంటి నిర్మాణాలను పూర్తిచేసుకోవాలని, అదేవిధంగా నిర్మాణ దశలో ఏవైనా సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని లబ్దిదారులకు సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో సిద్ధం చేస్తున్న స్వాగత ద్వారం, పైలాన్ ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** ఏపీ కాంగ్రెస్ పార్టీ ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర చైర్ పర్సన్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు అరకు వ్యాలీ నియోజకవర్గ ఇన్చార్జి పాచిపెంట శాంతకుమారి అరకు వ్యాలీ నుండి బస్కి వరకు చొంపి, మాడగడ, బస్కి మరియు సిరగం నాలుగు పంచాయితీ ప్రజలు. నిత్యము రాకపోకలు సాగిస్తున్నరు అరకు వ్యాలీ మండల కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న చొంపి బ్రిడ్జి శిథిల వ్యవస్థలో చేరుకుంది కుళ్లిపోయే ప్రమాదం పొంచి ఉంది ఈ మార్గంలో గర్భిణ స్త్రీలు. అనారోగ్యానికి గురి అవుతున్న వృద్ధులు పసిపిల్లలు మండల కేంద్రంలో ఆసుపత్రిలో చేరుకోవలన. సరైన రహదారి మార్గము లేకపోవడం వలన నాన్న అవస్థలు పడుతున్నారు తేదీ 10.11.2022న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తారు రోడ్డు సౌకర్యం కల్పించాలని చొంపి గ్రామం నుండి ఎంపీడీవో ఆఫీస్ వరకు పాదయాత్ర చేయడం జరిగింది అప్పుడు అరకు ర్యాలీ మండల ఎంపీడీవో గారు ఈ సమస్య కొరకు నాలుగు కోట్లు రూపాయలు మంజూరు అయిందని చెప్పినారు ఇప్పటివరకు మంజూరైన నిధులు ఏమైందో ఎవరికీ తెలియటం లేదు ఎవరి ఖాతాలో చేరిందో ఏమయిందో దీనిపైన సమగ్ర విచారణ జరిపించాలని కాంగ్రెస్ పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నాము. ప్రస్తుత ఎమ్మెల్యే గారు గిరిజన ప్రజల మీద చిత్తశుద్ధి ఉంటే దీని మీద తక్షణమే స్పందించి ఈ నాలుగు పంచాయతీల పరిధిలోగల ప్రజలకు తారు రోడ్డు సౌకర్యం కల్పించి న్యాయం చేయాలని అల్లూరి సీతారామ రాజు జిల్లా కలెక్టర్ గారికి ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి పాడేరు వారికి కాంగ్రెస్ పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నాము ఈ కార్యక్రమంలో ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ తేలగంజి సోమేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి. గంగాధర్. జంపరంగి వెంకట్ బాబు పాచిపెంట చిన్నస్వామి శెట్టి భగత్రరం తడబారికి భీమారావు. కొర్ర. మిత్రుల గొల్లూరి మదన్ రావు పూజారి దామోదర్ మత్య రాజు. బుద్ర నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొని తారు రోడ్డు సౌకర్యం కల్పించాలని భారీ ఆందోళన చేయడం జరిగింది.

## వచ్చే ఎన్నికల్లో ఏపీలో ఎవరితో పొత్తు ఉంటుందో చెప్పిన జీవీఎల్



ఆంధ్రప్రదేశ్‌లో జనసేనతో మాత్రమే పొత్తు ఉంటుందని, మరో పార్టీతో ఉండదని బీజేపీ రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నర్సింహారావు అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అవిశ్వాస తీర్మానంపై ప్రధాని నరేంద్ర మోదీ సమాధానం వినే ధైర్యం విపక్షాలకు లేకుండా పోయిందన్నారు. అవిశ్వాస తీర్మానం పెట్టిన విపక్షాలే ఓటింగ్‌లో పాల్గొన కుండా పారిపోయా యన్నారు. రాహుల్ గాంధీ అచ్చం రోమియో గాంధీలా ప్రవర్తించారని ఎద్దేవా చేశారు. యూపీఏ పేరును ఇండియాగా మార్చాల్సిన అవసరం ఏమొచ్చిందన్నారు.

విశాఖ సమాచారమ్
శనివారం 12-08-2023

# జీవనశైలి

ప్రపంచంలో అందరూ కలిసి మెలిసి జీవిస్తున్నట్లు కనిపిస్తున్నా, మనసులన్నీ కలిసినట్లు కాదు. కొందరి జీవనశైలి కొందరికి నచ్చకపోవచ్చు. కొందరి మాటలతీరు ఇంకొంతమందికి ఇబ్బందిగా ఉండవచ్చు. ప్రతి మనిషికీ ఒక ఆలోచనా విధానం, జీవనశైలి ఉంటాయి. ఇష్టాయిష్టాలు ఉంటాయి. అందరూ తాను ఆశించినట్టే, తనకు నచ్చినట్టే ఉండాలనుకుంటాడు. అలా లేనివాళ్ల పట్ల అసంతృప్తిగా, అయిష్టంగా ఉంటాడు. అందుకే మనకు కొందరు మిత్రులు, కొందరు పరిచయస్తులు, కొందరు అయిష్టులు, ఇలా వేర్వేరుగా ఉంటారు. మనం అందరితో ఆత్మీయంగా, కలివిడిగా ఉండలేకపోవడానికి మన మనసు చేసుకున్న ఇష్టాయిష్ట వర్గీకరణలే కారణం. మనకు ఏదైనా అవసరమైనప్పుడు ఇతరులపట్ల చాలా ఆత్మీయత కనబరుస్తాం. అవసరం తీరిపోయాక ఉదాసీనంగానో, పరిచయం లేనట్టుగానో వ్యవహరిస్తుంటాం. ఇది వారు గుర్తుంచుకుంటారు. మళ్ళీ మనకు వారితో పని పడ్డప్పుడు తగిన విధంగా బదులు తీర్చుకుంటారు.

మానవ సంబంధాలు కలుషితం కావడానికి స్వార్థమే అసలు కారణం. అవసరం లేకపోయినా ఆత్మీయంగా ఉండలేమా? అలా ఉండటమే అనువైన మానవీయత. ఇతరులు మనం ఆశించినట్లు ఉండాలనుకుంటున్నాం తప్ప మనం కూడా ఇతరులు ఆశించే విధంగా ఎందుకు ఉండలేకపోతున్నాం? మనం మనవైపు నుంచే ఆలోచిస్తున్నంతకాలం అవతలివారు మనకు అర్థంకారు. అలా అర్థం కానంతవరకు సత్సంబంధాలు సాధ్యపడవు. శత్రువులు, మిత్రులు మనం సృష్టించుకునే వారే!

మనం సర్వజనామోదంగా, ప్రియభాషణా చతురులుగా ఉంటే- సాధారణంగా శత్రువులే ఉండరు. ఒకవేళ శత్రుభావాలతో ఉన్నవారైనా క్రమంగా మిత్రులుగా మారిపోతారు. ప్రపంచంలో అందరూ మంచివాళ్లే ఉండరు. అలాగని అందరూ దుర్మార్గులూ కారు. స్వార్థం కాటు వేయనంతకాలం అందరూ మంచివారే. స్వార్థవిషం తలకెక్కిన వెంటనే మనిషి మనసు కలుషితమైపోతుంది. మనలో స్వార్థం, అసూయ లాంటి పాషాణ విషాలు గూడుకట్టుకుని ఉన్నాయేమోనని ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఒకవేళ ఉన్నాయని గ్రహిస్తే ప్రయత్నించి వాటిని మనసులోంచి నెట్టివేయాలి. అందుకు సత్సంగం, సద్గ్రంథ పఠనం, సద్బోధలు ఎంతగానో ఉపకరిస్తాయి.

ఒక మహారణ్యంలో క్రూరమృగాలు, భయంకర విషసర్పాలతోపాటు మరెన్నో ప్రాణులు నివసిస్తుంటాయి. వాటి మధ్య ఆటవికులూ నిర్భయంగా జీవిస్తుంటారు. వాళ్లకు తమను తాము రక్షించుకుంటూ, క్షేమంగా ఎలా జీవించాలో తెలుసు. జనారణ్యంలోనూ క్రూరులు, స్వార్థపరులు, దుర్మార్గులు, అసూయాపరులు సంచరిస్తూ ఉంటారు. మనం వారితో సహజీవనం సాగించక తప్పదు. మంచితనం, సద్గుణాలు, ఆత్మస్థైర్యం మనకు కవచాలుగా మారతాయి, మారాలి. మహాసముద్రంలో అనేక రకాల జలజంతువులు జీవిస్తుంటాయి. చిన్న చేపల్ని పెద్దచేపలు తింటుంటాయి. అయినా కొత్తచేపలు జన్మిస్తూ స్వేచ్ఛగా సంచరిస్తూనే ఉంటాయి. మరణించేదాకా సహజీవన సౌభాగ్యాన్ని ఆనందంగా అనుభవించడమే జన్మరహస్యం. శాశ్వతంగా ఉండాల్సింది శరీరం కాదు- ఆత్మ సౌందర్యం. ఆత్మనే నమ్ముకున్న వారికి దుఃఖమనేదే ఉండదు. వారు సహజీవన సౌఖ్యాన్ని అనుక్షణం అనుభవిస్తూనే ఉంటారు!

# అన్ని అంశాలనూ ఆమోదించినస్థాయి సంఘం





**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ స్థాయి సంఘ సమావేశం శుక్రవారం స్టాండింగ్ కమిటీ చైర్పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి అధ్యక్షతన జివిఎంసి స్థాయి సంఘ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ స్థాయి సంఘం అజెండాలో 48 అంశా లు పొందుపరిచారని, అందు అన్ని అంశాలు సభ్యులు చర్చించి ఆమోదం తెలిపారని చైర్పర్సన్ తెలిపారు. ఇంజనీర్ విభాగానికి సంబంధించి సుమారు రూ.829.22 లక్షల పనులకు, ప్రజారోగ్య విభాగానికి సంబంధించి సుమారు రూ. 73.15 లక్షలు ఆమోదం తెలిపారని, పట్టణ ప్రణాళిక విభాగానికి సుమారు రూ.65.55లక్షలు పనులకు ఆమోదించారని, రెవెన్యూ విభాగానికి చెందిన లీజులు పొడిగింపులు తోపాటు తదితర అంశాలను ఆమోదించారన్నారు.

ఈ సమావేశంలో స్థాయి సంఘ సభ్యులతో పాటు ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, డిసి(రెవెన్యూ) ఫణిరామ్, కార్యదర్శి పి. నల్లనయ్య, జోనల్ కమిషనర్లు శివప్రసాద్, ఆర్జివి కృష్ణ, సింహాచలం, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్, కార్యనిర్వాహక ఇంజనీర్లు, డీసీపీ తదితరులు పాల్గొన్నారు.

# నాల్గవ విడత సున్నా వడ్డీ విడుదల



**కాకినాడ , (విశాఖ సమాచారమ్):** మహిళా సాధికారత కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం సమర్థంగా అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా అన్నారు. వై.ఎస్.ఆర్. సున్నా వడ్డీ నాలుగో విడత నగదు పంపిణీ కార్యక్రమం శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని వివేకానంద సమావేశ మందిరంలో జరిగింది.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బటన్ నొక్కి ప్రారంభించిన కార్యక్రమాన్ని మహిళాలు తిలకించేలా జిల్లాలో ఏర్పాట్లు చేశారు.

ఆర్థిక, సామాజిక రంగాలలో మహిళలు అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని కలెక్టర్ తెలిపారు. మహిళల పక్షపాత ప్రభుత్వంగా ప్రత్యేక ముద్ర వేసుకుందన్నారు. మహిళలు అన్ని రంగాలలో సంతోషంగా ఎదగడానికి ప్రభుత్వం వేదికగా నిలుస్తుందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ముందుకు సాగాలన్నారు. జిల్లాలోని మహిళలు అభివృద్ధి వైపు అడుగులు వేయాలన్నారు. జిల్లాలోని 43,713 పొదుపు సంఘాలలలోని మహిళలకు రూ.63.52 కోట్ల నగదును ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. జగ్గంపేట నియోజకవర్గానికి సంబంధించి 5,529 సంఘాలకు సంబంధించి 7.68 కోట్లు, కాకినాడ రూరల్ నియోజకవర్గం 4923 సంఘాలకు గాను 6.59 కోట్లు, కాకినాడ అర్బన్ నియోజకవర్గానికి సంబంధించి 5616 సంఘాలకు 9.09 కోట్లు, పెద్దాపురం నియోజకవర్గానికి సంబంధించి 5648 పొదుపు సంఘాలకు 8.75 కోట్లు, పిఠాపురం నియోజకవర్గానికి సంబంధించి 6484 పొదుపు సంఘాలకు 9.12 కోట్లు, ప్రత్తిపాడు నియోజక వర్గానికి సంబంధించి 6224 పొదుపు సంఘాలకు 8.03 కోట్లు, తుని నియోజకవర్గానికి సంబంధించి 5625 పొదుపు సంఘాలకు 7.43 కోట్లు, అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలానికి సంబంధించి 16 31 స్వయం సహాయ సంఘాలకు 2.20 కోట్లు, రామచంద్రపురం నియోజకవర్గం కాజులూరు మండలానికి సంబంధించి 16 32 సంఘాలకు 2.36 కోట్లు, ముమ్మిడివరం నియోజకవర్గం తాళ్లరేవు మండలానికి సంబంధించి 1740 సంఘాలకు 2.19 కోట్లు మొత్తం జిల్లాలో 43,713 స్వయం సహాయక సంఘాలకు రూ. 63.52 కోట్లు రూపాయలు వారి ఖాతాల్లో జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా తెలిపారు .

తదుపరి జిల్లాలోని 43,713 పొదుపు సంఘాల లోని మహిళలకు రూ.63.52 కోట్ల చెక్కును జిల్లా కలెక్టర్ చేతులమీదుగా మహిళలకు అందచేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర అయ్యారక కార్పొరేషన్ చైర్ పర్సన్ ఆవాల రాజేశ్వరి, కూడా చైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి, డి ఆర్ డి ఏ పీడీ కె.శ్రీరమణి, మహిళా సంఘాల ప్రతినిధులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# కోస్టల్ జోన్ మాస్టర్ ప్లాన్‌లో కొత్త బీచ్‌లు



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర కోస్టల్ జోన్ టూరిజం మాస్టర్ ప్లాన్ లో పొందు పరచేందుకు అనువైన 18 బీచ్ లను జిల్లా తీర రేఖలో గుర్తించామని జిల్లా రెవెన్యూ అధికారి కె.శ్రీధరరెడ్డి తెలిపారు.

శుక్రవారం సాయంత్రం జిల్లా టూరిజం కౌన్సిల్ సమావేశం జిల్లా రెవెన్యూ అధికారి కె.శ్రీధరరెడ్డి అధ్యక్షతన కలెక్టరేట్ విధాన గౌతమి సమావేశ హాలులో జరిగింది. సమావేశంలో కోస్టల్ రిగ్యులేషన్ జోన్ నిబంధనలకు లోబడి కాకినాడ జిల్లా తీరంలో పర్యాటక అభివృద్ధికి అవకాశం ఉన్న బీచ్‌లను గుర్తించి కోస్టల్ జోన్ మాస్టర్ ప్లాన్-2019లో పొందుపరచే అంశం పై కౌన్సిల్ చర్చించింది. సమావేశంలో పర్యాటక శాఖ రీజనల్ డైరక్టర్, ఏపి టూరిజం కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ వి.స్వామి నాయుడు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా తీరంలో 22 బీచ్‌లలో పర్యాటక అభివృద్ధికి అవకాశం ఉండగా, ఇందులో 18 బీచ్ లు సి.ఆర్.జడ్ నిబంధనలకు లోబడి ఉన్నాయని తెలిపారు వీటిలో అద్దరిపేట, ఎర్రయ్యపేట, ఎల్లయ్యపేట, దానవాయిపేట, కె.పెరుమాళ్లపురం, గడ్డిపేట, తలాపంటిపేట, కె.చోడిపల్లిపేట, కోనపాపపేట, ఉప్పాడ హార్బర్, ఉప్పాడ, నేమాం, సూర్యాపేట, కుంభాభిషేకం, హోప్ ఐలాండ్, కోరింగ అభయారణ్యం ఉన్నాయని తెలిపారు.

సమావేశంలో కౌన్సిల్ సభ్యులతో పాటు ప్రతిపాదిత బీచ్ ల పరిధిలోని గ్రామాల సర్పంచ్ లు, స్థానిక సంస్థల అధికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొని తమ సూచనలు తెలియజేశారు. జిల్లా టూరిజం కౌన్సిల్ చర్చించిన అంశాలు, స్థానిక ప్రజా ప్రతినిధులు చేసిన సూచనలను క్రోడీకరించి రాష్ట్ర తీర పర్యాటక మాస్టర్ ప్రణాళికలో చేర్చేందుకు ఏపి టూరిజం అథారిటీ, సిఈఓ కు పంపడం జరుగుతుందని జిల్లా రెవెన్యూ అధికారి శ్రీధరరెడ్డి తెలియజేశారు. పర్యావరణ హితంగా, స్థానిక ప్రజల మెరుగైన జీవనోపాధి అవకాశాలు కల్పిస్తూ, పర్యాటక రంగ వికాశం ద్వారా జిల్లా ఆర్థిక ప్రగతికి దోహదం చేసేలా ఈ ప్రతిపాదనలు రూపొందిస్తున్నామని ఆయన తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా పర్యాటక, సాంస్కృతిక శాఖాధికారి పసుపులేటి పోశయ్య, టూరిజం డివియం, కాకినాడ సిహెచ్.పవన్ కుమార్, కాకినాడ కార్పొరేషన్ అడిషనల్ కమీషనర్ సిహె.నాగనరశింహారావు, కాకినా డిఎస్పి కె.మురళీ కృష్ణారెడ్డి, తీర గ్రామాల సర్పంచులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# భారతదేశ జనాభాపై ఇన్ఫోసిస్ నారాయమూర్తి ఆందోళన!



భారతదేశంలో పెరుగుతున్న జనాభాపై ఇన్ఫోసిస్ నారాయమూర్తి ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో జనాభా నియంత్రణకు సరైన ప్రాధాన్యం ఇవ్వలేదని అన్నారు. జనాభా పెరుగుదల రేటును తగ్గించడం అత్యంత అవసరమని చెప్పారు. కొన్ని ప్రాంతాలు జనాభా నియంత్రణలో మంచి పురోగతి సాధించినా ఇంకొన్ని ప్రాంతాల్లో ఈ అంశంపై శ్రద్ధ వహించడం లేదని విమర్శించారు.

పశ్చిమ బెంగాల్ కోల్‌కతాలోని టెక్నో ఇండియా యూనివర్సిటీ స్నాతకోత్సవంలో నారాయణమూర్తి ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రజాస్వామ్యంపై ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "నిజమైన ప్రజాస్వామ్యానికి నాలుగు స్వేచ్ఛలు ఉంటాయి. అవి భావ ప్రకటనా స్వేచ్ఛ, విశ్వాసాలపై స్వేచ్ఛ, భయం నుంచి స్వేచ్ఛ, కోరిక నుంచి స్వేచ్ఛ" అని అమెరికా మాజీ అధ్యక్షుడు ఫ్రాంక్లిన్ డీ రూజ్‌వెల్ట్ చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు.

ప్రజాస్వామ్యంలో ఒక వ్యక్తికి తన అభిప్రాయాన్ని బాధ్యతగా, మర్యాదపూర్వకంగా, నిర్భయంగా వ్యక్తీకరించే స్వేచ్ఛ ఉంటుందని చెప్పారు. అలాగే మెరుగైన జీవితాన్ని కోరుకునే స్వేచ్ఛ కూడా ఉంటుందని అన్నారు. ప్రతి పౌరుడు తన విశ్వాసాలను పాటించే స్వేచ్ఛను కలిగి ఉండటం, ఇతరులపై ఆ విశ్వాసాలను రుద్దకుండా ఉండే వాతావరణంలో ప్రజాస్వామ్యం ఉత్తమంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు.

# జగన్‌ను ప్రశ్నిస్తున్నారు కానీ చంద్రబాబు ఏం చేశారు?: మంత్రి సీదిరి



టీడీపీ అధినేత చంద్రబాబుకు ప్రాజెక్టుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు. ప్రాజెక్టులు ఎందుకు పూర్తి చేయలేదని జగన్‌ను ప్రశ్నిస్తున్నారని, కానీ ఆయన అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారో చెప్పాలని నిలదీశారు. ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ వంశధార ప్రాజెక్టు గురించి అడగడం విడ్డూరమన్నారు. చంద్రబాబు రెండుమూడుసార్లు సీఎంగా ఉన్నప్పటికీ ఏం చేయలేదని, కానీ వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక వంశధార పట్టాలెక్కిందన్నారు.

ప్రాజెక్టులపై ఒడిశాతో ఉన్న సమస్యలపై ఏనాడైనా స్పందించారా? అని బాబును నిలదీశారు. ప్రాజెక్టులపై సీఎం జగన్ చిత్తశుద్ధితో పని చేస్తున్నారని, కానీ చంద్రబాబు కనీసం నిర్వాసితులకు న్యాయం చేయలేదన్నారు. వంశధారపై చంద్రబాబు ఎన్ని అబద్ధాలు చెప్పినా, వైఎస్ ప్రారంభించారు, జగన్ పూర్తి చేస్తున్నారనేదే నిజమన్నారు. టీడీపీ హయాంలో శ్రీకాకుళం జిల్లాకు ఒరిగిందేమీ లేదన్నారు.

# మణిపూర్ మండుతుంటే మోదీ 2 గంటలు టైమ్‌పాస్ చేశారు: రాహుల్ గాంధీ



మణిపూర్‌లో హింస జరుగుతుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు ఆపలేకపోయాయని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ శుక్రవారం ప్రశ్నించారు. ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ దేశంలో ఇంత హింస జరుగుతుంటే లోక్ సభలో ప్రధాని మోదీ రెండు గంటలు టైమ్ పాస్ చేశారని ఆరోపించారు. అలాంటి వ్యవహార శైలి ప్రధానికి సరికాదన్నారు. భరతమాతను హత్య చేశారని తాను ఊరికే అనలేదని, మణిపూర్‌ను, భారత్‌ను బీజేపీ హత్య చేసింది అనేదే తన ఉద్దేశ్యం అన్నారు. మణిపూర్‌ను హత్య చేశారని, రెండుగా చీల్చారని ఆరోపించారు. నిన్న 2 గంటల 13 నిమిషాల పాటు లోక్ సభలో మాట్లాడిన మోదీ కనీసం రెండు నిమిషాలు మణిపూర్ గురించి మాట్లాడలేదన్నారు.

నిన్న నవ్వుతూ కనిపించిన ప్రధాని మోదీకి దేశంలో ఏం జరుగుతుందో తెలియదా? అని ప్రశ్నించారు. మణిపూర్ మండుతుంటే ప్రజలు చనిపోతుంటే పార్లమెంటులో నవ్వుతూ కనిపించారని ఆరోపించారు. మణిపూర్ ఇష్యూను తమాషాగా మార్చివేశారన్నారు. సైన్యానికి అవకాశం ఇస్తే రెండు గంటల్లో మణిపూర్‌ను చక్కదిద్దుతుందన్నారు. మణిపూర్‌లో దారుణ పరిస్థితులను చూసి కేంద్ర దళాలే ఆశ్చర్యపోయాయన్నారు. అగ్నిగుండంలా మారిన మణిపూర్‌ను చల్లార్చడానికి బదులు బీజేపీ మరింత అగ్గిరాజేసిందని ఆరోపించారు.

# చంద్రబాబు రేపు గాలి, నీరు తానే కనిపెట్టానని చెబుతారేమో! : విజయసాయిరెడ్డి



టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి సామాజిక అనుసంధాన వేదిక ట్విట్టర్ (ఎక్స్) ద్వారా విమర్శలు గుప్పించారు. చంద్రబాబు గారు బెంజమిన్ ఫ్రాంక్లిన్, మైఖేల్ ఫారెడీలను మించిపోయారని, సరికొత్త పద్ధతిలో విద్యుత్‌ను కనిపెట్టారని ఎద్దేవా చేశారు. మైక్ ఇస్తే చాలు ఏదో మాట్లాడుతున్నారన్నారు. రెండు రోజుల తర్వాత గాలి, నీరు కూడా తానే కనిపెట్టానని అంటారేమో, హతవిధీ! అని ట్వీట్ చేశారు.

మరో ట్వీట్‌లో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీకి 51 శాతం ఓట్లు రావడం ఖాయమని విజయసాయి ధీమా వ్యక్తం చేశారు. 2024లో ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో రెండో స్థానానికి గట్టి పోటీ ఏర్పడిందని, ఆ ఎన్నికల్లో టీడీపీ ఓటర్లు జనసేన పార్టీకి, జనసేన పార్టీ ఓటర్లు బీజేపీకి మారుతారనే అభిప్రాయం బలంగా ఉందని ఎద్దేవా చేశారు. ఏది ఏమైనా వైసీపీ మాత్రం 51 శాతం ఓటింగ్‌తో అద్భుత విజయం సాధిస్తుందని, కాబట్టి ప్రతిపక్షాలు 2024కు బదులు 2029 ఎన్నికలపై దృష్టి సారించాలని చురకలు అంటించారు.

# అధిక రక్తపోటు వల్ల మీ కిడ్నీకి ఎలాంటి ప్రమాదాలు వస్తాయో తెలుసుకోండి!



అధిక రక్తపోటు అని పిలువబడే రక్తపోటు మన గుండెపై మాత్రమే కాకుండా మన మొత్తం ఆరోగ్యంపై కూడా గణనీయమైన ప్రభావాన్ని చూపుతుంది. ఇది మిలియన్ల మంది ప్రజలను ప్రభావితం చేసే ప్రపంచవ్యాప్త రుగ్మతగా పరిణామం చెందింది మరియు దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధికి ప్రధాన కారణాలలో ఒకటి.

మూత్రపిండాలు శరీరం నుండి వ్యర్థ పదార్థాలను మరియు అదనపు ద్రవాన్ని తొలగించడానికి ముఖ్యమైన అవయవాలు. అధిక రక్తపోటు మూత్రపిండాలలోని పెళుసుగా ఉండే రక్తనాళాలను దెబ్బతీస్తుంది, వాటి పనితీరును దెబ్బతీస్తుంది మరియు వివిధ రకాల తీవ్రమైన ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది.

**మూత్రపిండాల పనితీరు తగ్గడానికి కారణమేమిటి?** ధమనుల గోడలపై రక్తం యొక్క శక్తి నిరంతరం ఎక్కువగా ఉన్నప్పుడు అధిక రక్తపోటు గుండె మరియు రక్త నాళాలపై ఒత్తిడిని కలిగిస్తుంది. దీనివల్ల రక్తనాళాలు బాగా బిగుతుగా మారతాయి. అధిక రక్తపోటు మూత్రపిండాలను అనేక విధాలుగా దెబ్బతీస్తుంది. కిడ్నీ దెబ్బతినడం అనేది అధిక రక్తపోటు యొక్క అత్యంత సాధారణ దుష్ప్రభావాలలో ఒకటి మరియు తీవ్రమైన సందర్భాల్లో దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి మరియు మూత్రపిండాల వైఫల్యానికి దారితీస్తుంది.

**మూత్రపిండ ధమనులు ఎలా దెబ్బతిన్నాయి?** మూత్రపిండాలు నెఫ్రాన్స్ అని పిలువబడే చిన్న రక్త నాళాలతో రూపొందించబడ్డాయి, ఇవి రక్తం నుండి వ్యర్థాలు మరియు అదనపు ద్రవాన్ని ఫిల్టర్ చేస్తాయి. అధిక రక్తపోటు కాలక్రమేణా ఈ రక్త నాళాలను దెబ్బతీస్తుంది, మూత్రపిండాలు సరిగ్గా పనిచేయగల సామర్థ్యాన్ని పరిమితం చేస్తుంది. ఇది రక్తంలో వ్యర్థ పదార్థాలను పోగుచేసి మూత్రపిండాలు మరియు ఇతర అవయవాలకు తీవ్రమైన హాని కలిగిస్తుంది.

**మూత్రపిండాల నష్టం యొక్క ప్రారంభ లక్షణాలు:** మూత్రంలోని ప్రొటీన్ హైపర్‌టెన్షన్-ప్రేరిత మూత్రపిండాల నష్టం యొక్క మొదటి సంకేతాలలో ఒకటి. ఇది మూత్రపిండ రక్తనాళాల గాయం వల్ల సంభవిస్తుంది, ఇది ప్రొటీన్ మూత్రం ద్వారా వెళ్ళడానికి అనుమతిస్తుంది. మూత్రపిండ వైఫల్యం తీవ్రతరం కావడంతో, మూత్రపిండాలు రక్తం నుండి వ్యర్థ పదార్థాలను మరియు అదనపు ద్రవాన్ని ఫిల్టర్ చేసే సామర్థ్యాన్ని కోల్పోతాయి, ఫలితంగా శరీరంలో టాక్సిన్స్ పేరుకుపోతాయి.

**అధిక రక్తపోటును నిర్వహించడానికి మార్గాలు:** అధిక రక్తపోటును నిర్వహించడానికి మరియు మూత్రపిండాలు దెబ్బతినే ప్రమాదాన్ని తగ్గించడానికి జీవనశైలి మార్పులు అవసరం. జీవనశైలిలో మార్పులు మరియు మందుల ద్వారా రక్తపోటును నియంత్రించడం మొదటి దశ. ఇది కిడ్నీలోని రక్తనాళాలపై ఒత్తిడిని తగ్గించి, మరింత దెబ్బతినకుండా కాపాడుతుంది.

**మూత్రపిండాలు దెబ్బతినకుండా అధిక రక్తపోటును నిరోధించడంలో సహాయపడే ఇతర జీవనశైలి మార్పులు:** ఉప్పు, కొవ్వు, కొలెస్ట్రాల్ తక్కువగా ఉండే ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం. ఆరోగ్యకరమైన బరువును నిర్వహించడం. క్రమం తప్పకుండా శారీరక శ్రమలో పాల్గొనడం. మద్యపానాన్ని నియంత్రించడం. పొగ త్రాగుట ఆపడం.

**మూత్రపిండాల వైఫల్యాన్ని ఎలా నిర్ధారించాలి?** ఆరోగ్యకరమైన జీవనశైలిని నడిపించడం వల్ల అధిక రక్తపోటు సమస్యలను నివారిస్తుంది. అధిక రక్తపోటు ఉన్నవారు వారి రక్తపోటు మరియు మూత్రపిండాల పనితీరును పర్యవేక్షించడానికి వారి వైద్యుడిని క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి. మూత్రపిండాల నష్టం గుర్తించినట్లయితే, ప్రారంభ చికిత్స వ్యాధి యొక్క పురోగతిని నెమ్మదిగా లేదా ఆపడానికి సహాయపడుతుంది.

**ఎలా నియంత్రించాలి?** అధిక రక్తపోటు మూత్రపిండాల ఆరోగ్యంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుంది. అధిక రక్తపోటు వల్ల కలిగే నష్టం మూత్రపిండాలు సక్రమంగా పనిచేసే సామర్థ్యాన్ని తగ్గిస్తుంది మరియు తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. అయినప్పటికీ, జీవనశైలి మార్పులు మరియు మందుల ద్వారా రక్తపోటును నియంత్రించడం ద్వారా, అధిక రక్తపోటు మూత్రపిండాలు దెబ్బతినకుండా నిరోధించవచ్చు మరియు దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధిని అభివృద్ధి చేసే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. డాక్టర్ రెగ్యులర్ చెక్-అప్‌లు మూత్రపిండాల నష్టాన్ని ముందుగానే గుర్తించడంలో సహాయ పడతాయి, ఇది సత్వర చికిత్సను పొందడంలో సహాయపడుతుంది.

# ఇలా చేస్తే మీ జీవక్రియ సక్రమం.. వెంటనే మీ రోజువారీ జీవితంలో చేర్చుకోండి




జీవక్రియ సక్రమంగా ఉంటే శరీరం అంత ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉంటుంది. అధిక బరువు సమస్య ఉండదు. అధిక మెటబాలిజం వలన మరింత శక్తివంతంగా ఉంటారు. రోజంతా ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉంటారు. వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు జీవక్రియపై శ్రద్ధ వహించడం తప్పనిసరి.

శరీరంలో ఆహారాన్ని శక్తిగా మార్చడాన్ని జీవక్రియ అంటారు. ఆహారాన్ని జీర్ణం చేయడానికి, రక్త ప్రసరణ కోసం, శ్వాస, హార్మోన్ల సమతుల్యత వంటి పనుల కోసం, శరీరానికి ఆహారం నుండి లభించే శక్తి అవసరం. ఈ శక్తి జీవక్రియ నుండి వస్తుంది. మెటబాలిజం మెరుగ్గా ఉంటే, మీరు మరింత శక్తివంతంగా ఉంటారు.

**రోజూ ఉదయాన్నే లేవాలి:** ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతీ రోజూ ఉదయాన్ని లేవాలి. కంటినిండా నిద్ర పోవాలి. సరిగ్గా నిద్రపోవడం వలన బరువు తగ్గడానికి ఉపకరిస్తుంది. ఆరోగ్యకరమైన అల్పాహారం ఆహారాన్ని తీసుకోవాలి.

**ఆఫీసు వేళల్లో కూడా చురుకుగా ఉండండి:** చాలా మంది ఎక్కువసేపు ఆఫీసుల్లోనే గడుపుతుంటారు. పని ఎక్కువ అవటం, ఇతర కారణాల కారణంగా అలసిపోతున్నారు. ఇలాంటి వారు వ్యాయామం చేయడానికి సమయం ఉండదు. ఈ కారణంగా మీ మెటబాలిజాన్ని మెరుగుపరచడానికి చురుకుగా ఉండేందుకు ప్రయత్నించాలి. పనిలో ఉన్నప్పుడు మధ్య మధ్యలో కాస్త విరామం తీసుకోవాలి. అప్పుడప్పుడు కాసేపు నడవండి. దీని వల్ల బరువు తగ్గడమే కాకుండా పని మీద ఏకాగ్రత పెరుగుతుంది. మధ్యాహ్నం భోజనం పౌష్టికాహారం మాత్రమే తినండి. ఇక సాయంత్రం వేళలో చిప్స్, చాక్లెట్లు, కేకులు వంటి అస్సలు తినకండి.

**ఆహారం సరిగ్గా తినండి:** ఎక్కువ కేలరీలు బర్న్ చేయడానికి మీకు సహాయపడే కొన్ని ఆహారాలు ఉన్నాయి. ఆహారాన్ని నమలడం, జీర్ణం చేయడం, నిల్వ చేయడం వంటి ప్రక్రియలో మీ శరీరం కేలరీలను బర్న్ చేయాల్సి ఉంటుంది. ప్రోటీన్స్ అధికంగా ఉన్న ఆహారాలు త్వరగా జీర్ణం కావడానికి ఎక్కువ శక్తి అవసరం. ఆహారంలో ఎక్కువ సుగంధ ద్రవ్యాలు కేలరీలను బర్న్ చేయడానికి ఉపయోగపడతాయి. ప్రోటీన్, ఫైబర్ అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం ద్వారా గంటల కొద్దీ ఆకలి వేయదు. జీవక్రియను నిర్వహించడానికి, కాయధాన్యాలు, తృణధాన్యాలు, గుడ్లు, బీన్స్, నల్ల మిరియాలు, అవోకాడో, కాఫీ, అల్లం మొదలైనవి తీసుకోవచ్చు.

వ్యాయామం: మీ జీవక్రియను మెరుగు పరుచుకోవడానికి వ్యాయామం అత్యంత ప్రభావవంతమైన మార్గం. వ్యాయామం చేయ డం ద్వారా మెటబాలిజాన్ని మెరుగు పరుచుకోవచ్చు. వ్యాయామం చేయడం వల్ల శారీరక శక్తి పెరుగుతుంది. ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంది.

# కరివేపాకుతో ఎన్నో ఉపయోగాలు



కరివేపాకును మనం నిత్యం ఉపయోగిస్తూ ఉంటాం. దీన్ని కూరల్లో, ముఖ్యంగా పోపుల్లో వేయడం వల్ల భలే టేస్ట్ వస్తుంది. కరివేపాకును కొందరు కారం పొడి కూడా చేసుకుని తింటారు. దీన్ని ఎక్కువగా బాలింతలకు పెడతారు. అయితే నిజానికి ఈ ఆకులను చాలామంది కూరల్లో నుంచి తీసి పడేస్తారు. కానీ దీని వల్ల మనకు అనేక లాభాలు ఉన్నాయన్న సంగతి మీకు తెలుసా. కరివేపాకులో ఉండే పోషకాలు అన్నీ ఇన్నీ కావు.

కరివేపాకు వల్ల కేవలం జుట్టుకు మాత్రమే పోషణ అందుతుంది అనుకుంటే మీరు పప్పులో కాలు వేసినట్లు. దీనిలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. రోజూ కరివేపాకు తీసుకోవడం వల అధిక కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిలను నియంత్రణలో ఉంచుతుంది. అలాగే ఇది గుండె సంబంధిత వ్యాధులను కూడా రాకుండా చూస్తుంది. కరివేపాకులో వల్ల శరీరంలోని ఫ్రీ రాడికల్స్ ను తొలగించి మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. కరివేపాకుతో ఎన్నో వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. మరింకెందుకు ఆలస్యం కరివేపాకుతో ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో తెలుసుకుందామా.

**డయాబెటీస్ కంట్రోల్:** ప్రస్తుత కాలంలో చిన్నా పెద్దా అనే తేడా లేకుండా అందరికీ డయాబెటీస్ వస్తుంది. ఇలాంటి వారికి కరివేపాకు చాలా అద్భుతంగా పని చేస్తుంది. కరివేపాకు సారం చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది. శరీరంలో ఉన్న ఇన్సులిన్ ని కరివేపాకు మెరుగుపరుస్తుంది.

**అధిక బరువు:** కరివేపాకును నిత్యం తినడం వల్ల అధిక బరువుకు కూడా చెక్ పెట్టవచ్చు. ఇది శరీరంలోని కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రణలో ఉంచుతుంది. బరువు తగ్గాలనుకునే వారు కరివేపాకును డైలీ ఆహారంలో చేర్చుకుంటే.. కొద్ది రోజుల్లో మార్పు కనిపిస్తుంది.

**వికారం:** పడగడుపున కొంతమంది వికారంతో బాధపడుతూంటారు. దీంతో తలనొప్పి కూడా వస్తుంది. అలాగే గర్భిణిలు కూడా వికారంగా ఫీల్ అవుతూ ఉంటారు. ఇలాంటి వాళ్లకు కరివేపాకు చక్కగా పని చేస్తుంది.

**యాంటీ బ్యాక్టీరియా:** కరివేపాకులో బ్యాక్టీరియా, వైరస్‌లతో పోరాడే శక్తి ఎక్కువగా ఉంటుంది. అలాగే ఇన్ ఫెక్షన్ల బారిన పడిన వారు కూడా ఈ సమయంలో కరివేపాకు కషాయం తీసుకుంటే త్వరగా కోలుకోవచ్చు.

**కంటి చూపు:** కరివేపాకుతో కంటిచూపు మెరుగుపడుతంది. కరివేపాకులో విటమిన్ ఏ పుష్కలంగా ఉంటుంది కాబట్టి దీంతో కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి.

**జ్ఞాపకశక్తి:** కరివేపాకుతో జ్ఞాపకశక్తి మెరుగుపడుతుంది. కరివేపాకు తినడం వల్ల మెదడు యాక్టీవ్‌గా ఉంటుంది కాబట్టి అల్జీ మర్స్ వంటి వ్యాధులు త్వరగా రావు.

# మీరు తినే సమయం కూడా మీ ఆరోగ్యాన్ని దెబ్బ తీస్తుంది



మీరు చేసే చిన్న పొరపాటు పెద్ద ప్రమాదానికి కారణంగా మారే అవకాశం ఉంది. మీ సమాచారం కోసం, ఇది మీ ఆరోగ్యానికి చాలా హానికరం అని తెలుసుకోండి. ఇది మాత్రమే కాదు, ఇది మీ మొత్తం శరీరంపై ప్రభావం చూపుతుంది. అర్ధరాత్రి భోజనం తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో ముడిపడి ఉంటుంది. ఈ రోజు మనం త్వరగా రాత్రి భోజనం చేయడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి మాట్లాడుకుందాం. అదే సమయంలో, ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది.

ఉద్యోగంలో పడి భోజనం చేయడం మరిచిపోయారా పక్కన పెట్టారా? పనిని పూర్తి చేసుకుని అర్ధరాత్రి భోజనం చేస్తున్నారా? పెద్ద పొరపాటు చేస్తున్నారని తెలుసా మీరు చేసే చిన్న పొరపాటు పెద్ద ప్రమాదానికి కారణంగా మారే అవకాశం ఉంది. మీ సమాచారం కోసం, ఇది మీ ఆరోగ్యానికి చాలా హానికరం అని తెలుసుకోండి. ఇది మాత్రమే కాదు, ఇది మీ మొత్తం శరీరంపై ప్రభావం చూపుతుంది. అర్ధరాత్రి భోజనం తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో ముడిపడి ఉంటుంది. ఈ రోజు మనం త్వరగా రాత్రి భోజనం చేయడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి మాట్లాడుకుందాం. అదే సమయంలో, ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. త్వరగా రాత్రి భోజనం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు.

రాత్రి భోజనం తొందరగా తినడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇది మీ ఆకలి, కడుపుని సంతృప్తిపరచడంతో పాటు, మీ ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను కూడా తెస్తుంది. 'ఓన్లీ మై హెల్త్'లో ప్రచురితమైన వార్త ప్రకారం, రాత్రి భోజనం త్వరగా తినడం వల్ల జీర్ణక్రియ, నిద్ర, ఆరోగ్యంపై అద్భుతమైన ప్రభావం చూపుతుంది. రాత్రిపూట త్వరగా ఆహారం తీసుకోవడం ద్వారా మీ నిద్ర సంబంధిత సమస్యలు నయమవుతాయి.

రాత్రి భోజనం చేయడానికి ఇదే సరైన సమయం

నిద్రలో ఆటంకాలు కూడా సరిచేయబడతాయి. రాత్రిపూట తేలికగా, సమయానుసారంగా ఆహారం తీసుకోవడం ద్వారా, ఇది మీకు బాగా నిద్రపోవడానికి సహాయపడుతుంది. జీర్ణక్రియకు కూడా సహాయపడుతుంది. మంచి జీర్ణక్రియతో పాటు రక్త ప్రసరణ కూడా బాగా జరుగుతుంది. రాత్రి 7 గంటలలోపు రాత్రి భోజనం చేయడానికి ఉత్తమ సమయాలలో ఒకటి.

చాలా మంది మంచి ఆరోగ్యం కోసం సాయంత్రం 5 గంటలలోపు రాత్రి భోజనం చేస్తారు. చాలా మంది ఆరోగ్య నిపుణులు, వైద్యులు అందించిన సమాచారం ప్రకారం, రాత్రి భోజనం రోజంతా తేలికగా ఉండాలే ప్లాన్ చేసుకోవాలని. కానీ బిజీ జీవనశైలి తరచుగా రివర్స్‌లో సాగుతుంది. తరచుగా ప్రజలు అల్పాహారం తేలికగా, రాత్రి భోజనాన్ని చాలా భారీగా చేస్తారు. ఇది ఊబకాయం వంటి అనేక తీవ్రమైన వ్యాధులకు కారణమవుతుంది అంతేకాదు గుండె జబ్బులు, మధుమేహం వచ్చే ప్రమాదాలను పెంచుతుంది. అవి ఒక్కసారి మీ ఆరోగ్యాన్ని టచ్ చేస్తే ఇక అంతే. మీరు నిత్యం డాక్టర్ల చుట్టూ తిరుగుతూనే ఉండాలి.

అటువంటి ప్రమాదాలను తగ్గించడానికి ఒక ప్రత్యేక మార్గం నిద్రవేళకు కనీసం 2-3 గంటల ముందు రాత్రి భోజనం చేయడం. 'హార్వర్డ్ మెడికల్ స్కూల్' వారి పరిశోధన ప్రకారం, మీ ఆరోగ్యం పరిపూర్ణంగా ఉండాలంటే, మీరు సాయంత్రం 5 గంటలలోపు రాత్రి భోజనం చేయాలి.

# శరీరాన్ని లోపల కూడా క్లీన్ గా ఉంచే డిటాక్స్ డ్రింక్స్



శరీరం పైన పేర్కొన్న మురికి, మలినాలను స్నానం చేయడం ద్వారా ఎలా క్లీన్ చేసుకుంటామో లోపల పేర్కొన్న మురికి, మలినాలను, వ్యర్థాలను కూడా శుభ్రం చేసుకోవడం ఆరోగ్యానికి అంతే ముఖ్యం. యూరిన్ ద్వారా రోజూ కొంతవరకూ వ్యర్థాలు బయటికి పోయినా ఇంకా కొన్నివ్యర్థాలు అలాగే ఉండిపోతాయి. వాటిని బయటకు పంపేందుకు కొన్ని డిటాక్స్ డ్రింక్స్ ఉన్నాయి. పరగడుపునే ప్రతిరోజూ వాటిని తాగితే.. శరీరాన్ని అంతర్గతంగా కూడా శుభ్రం చేసుకోవచ్చు. మరి ఆ డీటాక్స్ డ్రింక్స్ ఏంటో ఎలా తయారు చేసుకోవాలో తెలుసుకుందాం.

**డిటాక్స్ డ్రింక్ 1:**

ఈ డ్రింక్ తయారీకి కీరదోసను తీసుకోవాలి. ముక్కలుగా కట్ చేసిన కీరదోసను జ్యూస్ చేసుకోవాలి. కొద్దిగా నీరుపోసి మరోసారి జ్యూసర్ తిప్పితే జ్యూస్ రెడీ అవుతుంది. కావాలంటే దానిని వడగట్టుకోవచ్చు. లేదంటే అలాగే తాగేయవచ్చు. అందులో ఒక నిమ్మకాయ రసం కూడా వేసుకోవాలి. ఈ డిటాక్స్ డ్రింక్ రోజూ పరగడుపునే తాగితే శరీరంలోని వ్యర్థాలు బయటకు పోవడమే కాకుండా చర్మ సంబంధిత సమస్యలున్నవారు ఈ డ్రింక్ తాగితే చర్మం కూడా సురక్షితంగా ఉంటుంది.

**డిటాక్స్ డ్రింక్ 2:**

దీనికోసం పెద్దగా కష్టపడనక్కర్లేదు. ఒక గ్లాసు నీటిలో ఒక నిమ్మకాయ రసం, 1 టీ స్పూన్ అల్లం రసం కలిపి తాగితే చాలు. శరీరంలోని మలినాలు బయటకు పోవడంతో పాటు బరువు కూడా తగ్గుతారు.

**డిటాక్స్ డ్రింక్ 3:**

దీనిని కూడా చాలా సులభంగా తయారు చేసుకోవచ్చు. ఒక గ్లాసు నీటిలో ఒక నిమ్మకాయ రసం, 1 టీ స్పూన్ పుదీనా ఆకుల రసం కలిపి తాగేయాలి. శరీరంలోని వ్యర్థాలు బయటకు పోవడమే కాకుండా జీర్ణవ్యవస్థ మెరుగ్గా పనిచేస్తుంది.

ఈ మూడు డ్రింక్ లలో ఏదైనా ఒక డిటాక్స్ డ్రింక్ నే ప్రతిరోజూ తాగాలి. అలా చేస్తే శరీరం అంతర్గతంగా శుభ్రమై తరచూ అనారోగ్యాల బారిన పడకుండా ఉంటారు.

# సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టే పసుపు చట్నీ



ఇటీవల ప్రపంచ దేశాలు వచ్చి పసుపులో యాంటీ బయోటిక్ గుణాలున్నాయని చెప్తే గానీ చాలామంది నమ్మని పరిస్థితి. కానీ మన పూర్వీకుల కాలం నుంచి ప్రతి వంటలోనూ పసుపుని వాడేవారు. ఆసుపత్రులు రాకముందు వరకూ ఎవరికి దెబ్బతగిలినా పసుపుతోనే మొదటి వైద్యం చేసేవారు. ఇప్పటికే కూరగాయలు కోసేటపుడు వేలు తెగితేనో, ఆడుకుంటూ పిల్లలకు దెబ్బలు తగిలినా రక్తం ఎక్కువ పోకుండా మొదటిగా పసుపే చల్లి కట్టుకడతారు. పసుపులో అంతటి యాంటీ బయోటిక్ గుణాలున్నాయి.

సాధారణంగా మనం కూరగాయలతో రోటిపచ్చళ్లను తయారు చేస్తుంటాం. కానీ ఎప్పుడైనా పసుపు చట్నీ ట్రై చేశారా ? అంటే నిజంగా పసుపుతో చేస్తారని కాదు.. పసుపు కొమ్ములతో చేస్తారు. పసుపు ఎక్కువగా పండించే ప్రాంతంలో ఇది బాగా ఫేమస్. మరి ఎలా తయారు చేసుకోవాలో తెలుసుకుందాం రండి.

**పసుపు చట్నీ తయారీకి కావలసిన పదార్థాలు:** పసుపు కొమ్ములు-పచ్చివి 6, వెల్లుల్లి రెబ్బలు-5, ఎండుమిర్చి -2, నల్ల జీలకర్ర-అర టీస్పూన్, నూనె - 1 టీ స్పూన్, ఉప్పు-రుచికి సరిపడా.

**తయారీ విధానం:** పసుపు చట్నీ తయారీ చాలా సులభం. పసుపు కొమ్ములు, వెల్లుల్లి రెబ్బలు, ఎండుమిర్చి, నల్లజీలకర్ర, ఉప్పు కలిపి మిక్సీలో వేసి పేస్ట్ చేసుకోవాలి. రోటిలో దంచుకుంటే ఇంకా మంచిది. ఇప్పుడు పాన్ లో నూనె పోసి వేడెక్కాకా ముందుగా మిక్సీ పట్టుకున్న మిశ్రమాన్ని వేసి అందులో నీరంతా పోయేంతవరకూ కలపాలి. అది డ్రైగా మారి గట్టిగా అవుతుంది. దీనిని వేడిగా ఉండగానే అన్నం లేదా రొట్టెలలో కలిపి తినాలి.

సహజంగా ఉన్నవే వాడుతాం కాబట్టి వాటిలోని పోషకాలు శరీరానికి అందుతాయి. పసుపు కొమ్ముల్లో ఉండే కర్ క్యుమిన్ అనే పదార్థం శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. పసుపులో ఉండే యాంటీ సెప్టిక్, యాంటీ ఇన్ ఫ్లమేటరీ గుణాలు వాపులను తగ్గిస్తాయి. ఇందులో యాంటీ ఫంగల్ గుణాలు కూడా ఉంటాయి కాబట్టి జబులు, ఫ్లూ వంటి సీజనల్ వ్యాధులు రాకుండా ఉంటాయి.

# ఎండిన ఉసిరిలో విటమిన్లు-మినరల్స్



వర్షాకాలం ముగిసి శీతాకాలం వస్తుండటంతోనే మనకు ఉసిరికాయలు లభిస్తాయి. అంటే దీపావళి పండుగ నుంచి ఉసిరికాయలు మార్కెట్లలో దొరుకుతాయి. మిగతా రోజుల్లో ఉసిరికాయలు దొరకడం కాస్త కష్టమే. అందుకే ఉసిరికాయలు దొరికినప్పుడే ఉసిరి ఆవకాయను ఏడాదికి సరిపడా పెట్టుకుంటారు. కొందరైతే ఉసిరికాయల్లో గింజను తీసివేసి.. ఎండబెట్టి నిల్వచేసుకుంటారు. వాటిని అప్పుడప్పుడు పప్పువంటి కూరల్లో వాడుతారు. అలాగే కొన్నిరకాల ఆయుర్వేద మందుల తయారీకి కూడా ఎండిన ఉసిరిని వాడుతారు. రోజుకి 1 లేదా 2 డ్రై ఆమ్లా ముక్కలు తినడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో తెలుసుకుందాం.

విటమిన్లు-మినరల్స్: తాజా ఉసిరికాయలోనే కాదు ఎండిన ఉసిరి ముక్కల్లోనూ యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి ఉంటాయి. ఉసిరిలో ఉండే విటమిన్ సి ఎండిన తర్వాత యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇది శరీరాన్ని ఫ్రీ ర్యాడికల్స్ నుంచి రక్షిస్తుంది. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. దగ్గు, జలుబు వంటి సీజనల్ వ్యాధులు రావు.

అజీర్తి నో: ప్రతిరోజూ ఎండిన ఉసిరి తింటే.. అజీర్తి సమస్య తగ్గుతుంది. జీర్ణశక్తి మెరుగుపడుతుంది. అలాగే జీర్ణవ్యవస్థ పనితీరు కూడా మెరుగ్గా ఉంటుంది.

జుట్టు సమస్య ఉండదు: జుట్టు రాలడం వంటి సమస్యతో బాధపడేవారికి ఎండిన ఉసిరి మంచి పరిష్కారం. ఉసిరి ముక్కల్ని తినడం వల్ల శిరోజాలు రాలడం తగ్గి ఆరోగ్యంగా, పొడవుగా పెరుగుతాయి. కుదుళ్లు కూడా దృఢంగా ఉంటాయి.

వాపులకు చెక్: ఎండిన ఉసిరి ముక్కల్లో యాంటీ ఆక్సిడెంట్లు, ఫైటో కెమికల్స్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరంపై వచ్చే వాపులు, ఒత్తిడిని తగ్గిస్తాయి. అలాగే కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించడంలో సహాయపడుతాయి.

చర్మం కాంతివంతంగా: రోజూ రెండు ఎండిన ఉసిరి ముక్కలను తింటే చర్మం కూడా కాంతివంతంగా ఉంటుంది. చర్మంపై త్వరగా ముడతలు రావు. మొటిమలు, మచ్చలు తగ్గి యవ్వనంగా కనిపిస్తారు. ఆందోళన, వణుకు, మతిమరుపు, నరాల బలహీనత వంటి అనారోగ్య సమస్యలు సైతం తగ్గుతాయి.

# ఓవైపు యుద్ధం.. మరోవైపు చంద్రుడిపైకి సిద్ధం



ఒకప్పుడు అమెరికాతో ఢీ అంటే ఢీ అమెరికా కంటే ఓ మెట్టు పైనే అన్నంత పేరు. కానీ, కాలక్రమంలో వెనుకబడిపోయింది. విచ్ఛిన్నమైపోయింది. రెండు దశాబ్దాల నుంచి పుంజుకుంటోంది. ఇదంతా రష్యా గురించి. సోవియట్ యూనియన్‌గా ఉన్నప్పుడే చంద్రుడిని ముద్దాడింది ఆ దేశం. దాదాపు 50 ఏళ్ల తర్వాత ఇప్పుడు చలో చందమామ అంటూ రాకెట్ ప్రయోగం చేపట్టింది. అందులోనూ మరో విశేషం ఏమంటే ఇటీవల మన ఇస్రో చేపట్టిన చంద్రయాన్-3లో టార్గెట్ అయిన దక్షిణ ధ్రువం పైనే రష్యా గురి పెట్టింది.

**పేరు లూనానే కానీ మహా వేగంగా.**

సాధారణంగా మనం వినియోగించే వాహనాల్లో అతి తక్కువ వేగంతో వెళ్లేది లూనా. కానీ, రష్యా 'లూనా-25' పేరుతో ప్రయోగించిన రాకెట్ మహా వేగవంతమైనది. ఎంత అంటే 20 రోజుల కిందట ప్రయోగించిన చంద్రయాన్ 3 కంటే ముందే లక్ష్యాన్ని చేరుకోనుంది. కాగా, రష్యా రాజధాని మాస్కోకు తూర్పున 3,450 మైళ్ల దూరంలోని వోస్తోక్నీ కాస్మోడ్రోమ్ నుంచి శుక్రవారం వేకువజామున 2.10 గంటలకు 'లూనా - 25'ను ప్రయోగించారు. రష్యా అంతరిక్ష పరిశోధనా సంస్థ రోస్ కాస్మోస్ ఆ మేరకు ఫొటోలు విడుదల చేసింది.

**5 రోజుల్లోనే చంద్రుడి కక్ష్యలోకి**

లూనా-25 కేవలం 5 రోజుల్లోనే చంద్రుడి కక్ష్యలోకి చేరనుంది. అనంతరం దక్షిణ ధ్రువంలో 3 లేదా 7 రోజుల్లో ల్యాండర్ దిగనుంది. అంటే ఈ నెల 21న చంద్రుడిపై అడుగుపెడుతుంది. అయితే, ఈ ల్యాండర్ ఏడాది పాటు అక్కడే ఉంటూ పరిశోధనలు చేస్తుంది. చంద్రయాన్ -2 ఆర్బిటర్ కక్ష్యలోనే ఉంది. చంద్రయాన్-3కి కూడా దీనినే వినియోగిస్తున్నారు. చంద్రయాన్-3 పంపే ల్యాండర్ జాబిల్లిపై 14 రోజులు పరిశోధనలు చేస్తుంది. రష్యా చివరిగా 1976 తర్వాత లూనార్ ల్యాండర్ ప్రయోగం చేపట్టడం విశేషం.

**చంద్రయాన్ 3 కంటే ముందే**

భూమిపై భారత్ -రష్యా మంచి మిత్రులు. కానీ చంద్రుడిపై ప్రత్యర్థులుగా మారనున్నాయి. 'చంద్రయాన్ -3' ద్వారా ఏ దేశ అంతరిక్ష నౌక కూడా చేరుకోని విధంగా చంద్రుడి దక్షిణ ధ్రువంపై దిగాలని చూస్తున్న భారత్ కు 'లూనా-25'తో రష్యా పోటీ ఇస్తోంది. అంతేకాదు చంద్రయాన్-3 జాబిల్లి దక్షిణ ధ్రువంపై ఆగస్టు 23న దిగనుండగా, దీనికిముందే రష్యా లూనా-25 అక్కడే అడుగుపెట్టే అవకాశాలున్నాయి.

**ఢీకొంటాయా?**

లూనా-25 కేవలం ల్యాండర్ మిషన్ మాత్రమే. 30 కేజీల పేలోడ్ తీసుకెళ్తోంది. చంద్రుడిపై మట్టి ఆనవాళ్లను సేకరించేందుకు అవసరమయ్యే రోబోటిక్ చేతులు, డ్రిల్లింగ్, ఇతర శాస్త్రీయ పరికరాలు ఉన్నాయి. కాగా, చంద్రయాన్ -3లో ల్యాండర్, రోవర్ ప్రొపల్షన్ అనే మాడ్యూల్స్ ఉన్నాయి. చందమామ జాబిల్లి దక్షిణ ధ్రువంలో భారీగా మంచు ఉంటుందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. అక్కడ ల్యాండింగ్ సవ్యంగా జరిగితే ఆక్సిజన్, ఇంధనం, నీటి గురించిన సమాచారం సేకరించే అవకాశం లభిస్తుంది. ఈ క్రమంలోనే దక్షిణ ధ్రువంపై ఆగస్టు 23 కంటే ముందే లూనా-25 ల్యాండర్ దిగితే అక్కడ అడుగిడిన తొలి దేశంగా రష్యా చరిత్ర సృష్టించనుంది. చంద్రయాన్-3, లూనా-25 టార్గెట్ దక్షిణ ధ్రువమే. మరి ల్యాండింగ్ సందర్భంగా ఢీ కొనే ప్రమాదం ఉందా? అనే ప్రశ్నలు తలెత్తాయి. అలాంటిదేమీ జరగదని ల్యాండింగ్‌కు ఎంచుకున్న ప్రాంతాలు వేర్వేరని రష్యా స్పష్టతనిచ్చింది.

**ఇస్రో అభినందనలు**

లూనా-25ని విజయవంతంగా ప్రయోగించడంపై రష్యా అంతరిక్ష పరిశోధనా సంస్థ రోస్‌కాస్మోస్‌కు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో అభినందనలు తెలియజేసింది. "ఈ అంతరిక్ష ప్రయాణంలో మనకు మరో మీటింగ్ పాయింట్ ఉండటం అద్భుతం" అని ట్విటర్‌లో రాసుకొచ్చింది. చంద్రయాన్-3, లూనా-25 మిషన్లు తమ లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించింది.

# పెరిగిన దిగుబడి.. దిగొస్తున్న టమాటా ధర



టమోటా దిగొస్తోంది. సాగుచేసిన రైతును దిగాలు పెట్టిస్తోంది. మూడు రోజుల్లోనే మూడింతలుగా తగ్గిన టమోటా రైతాంగం ఆశలపై నీళ్ళు చెల్లుతోంది. 10 రోజుల క్రితం మదనపల్లి మార్కెట్లో కిలో టమోటా డబుల్ సెంచరీ కొడితే నిన్న కనిష్ఠ ధర రూ. 36 కు పడిపోయింది. పక్క జిల్లాలో, ఇతర ప్రాంతాల్లో టమోటా దిగుబడి రావడం మదనపల్లి మార్కెట్ కు బయ్యర్లు రాకపోవడం తో డిమాండ్ తగ్గింది. గిరాకీ తగ్గిన టమోటా మార్కెట్ లో ధర లేక పతనం వైపు పయనిస్తోంది. ఇతర ప్రాంతాల్లో టమోటా దిగుబడి రావడం, బయ్యర్ల నుంచి పోటీ లేకపోవడమే ధర తగ్గుముఖానికి కారణం.

టమాటా. ఇప్పుడు దోబూచులాడుతోంది. మదనపల్లి మార్కెట్లో మూడు రోజులుగా మళ్లీ అమాంతంగా పడిపోతున్న ధరతో పతనం వైపు పయనిస్తోంది. గత నెల 29,30 తేదీల్లో ఏకంగా డబుల్ సెంచరీకి చేరువైన టమోటా ఇప్పుడు కనిష్ట ధర రూ.36కు పడిపోయింది.

10 రోజుల క్రితం మదనపల్లి మార్కెట్లో ఈ పేరు వింటేనే భయపడే పరిస్థితి ఉండేది. ఈ నెల 4 నుంచి తగ్గు ముఖం పడుతూ వచ్చిన టమోటా ధర నిన్నటికి కిలో టమోటా ధర కనిష్ఠ ధర రూ.36 కు చేరుకుంది. ఈ నెల 4 న కిలో టమోటా గరిష్ట ధర రూ. 136 కాగా, కనిష్ఠ ధర.100 లు పలుకగా 399 మెట్రిక్ టన్నుల టమోటా మదనపల్లి మార్కెట్ కు వచ్చింది. 5న కిలో టమోటా గరిష్ట ధర రూ. 100, కనిష్ఠ ధర రూ.76 కు చేరుకోగా 195 మెట్రిక్ టన్నుల టమోటా మార్కెట్ కు వచ్చింది. 6 న గరిష్ట ధర రూ. 116 లు, కనిష్ఠ ధర రూ. 90 లుండగా ఏకంగా 404 మెట్రిక్ టన్నులు మదనపల్లి మార్కెట్ కు అమ్మకానికి వచ్చింది.

ఇక 7 న కిలోదర గరిష్టం రూ. 112, కనిస్తం రూ.88 లు ఉండగా 299 మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చింది. ఇక 8 న రైతులకు కాస్త ఊరట లభించేలా గరిష్ట ధర రూ 128 కనిష్ఠ ధర రూ.94 లు ఉండగా 258 మెట్రిక్ టన్నుల టమోటా మార్కెట్ కు వచ్చింది. ఇక 9 న గరిష్ట ధర రూ. 104 కనిష్ఠ ధర రూ.80 లకు పడిపోగా దిగుబడి పెరిగి ఏకంగా 351 మెట్రిక్ టన్నుల టమోటా మార్కెట్ కు వచ్చింది. ఇక నిన్న అమాంతంగా పడిపోయిన టమోటా ధర గరిష్టంగా రూ. 64 కనిష్టంగా రూ. 36 కు పడిపోయింది. 396 మెట్రిక్ టమోటా మదనపల్లి మార్కెట్ రావడంతో దిగుబడి పెరుగడం బయ్యర్స్ రాక టమోటాకు గిరాకీ తగ్గింది. దీంతో నిన్నటి నుంచి ధర దిగ్గొస్తుంది.

మదనపల్లి ప్రాంతంలో విస్తారంగా సాగుచేసిన టమాటా రైతుకు కాసుల పంట మారిందనుకునే లోపు తగ్గుముఖం పట్టిన ధర రైతాంగం లో నిరాశకు కారణం అవుతోంది. 10 రోజుల క్రితం కిలో ధర ఊహకు అందని రీతిలో ఎగబాకి ఏకంగా రూ. 196 లు పలికింది. రైతుల పంట పండిందని భావించిన రైతు ఖరీఫ్ కింద సాగైన టమోటా దిగుబడి పక్క జిల్లాలు ఇతర రాష్ట్రాల్లో ప్రారంభం కావడంతో టమోటా రికార్డ్ ధరలకు బ్రేకులు పడ్డాయి.

మదనపల్లి మార్కెట్ లో తగ్గుముఖం పడుతున్న ధరలకు ఇతర ప్రాంతాలు, జిల్లాల్లో టమోటా దిగుబడి రావడంతో ధర పతనానికి కారణమంటున్న మార్కెట్ వర్గాలు బయర్స్ రావడం లేదంటున్నారు. మదనపల్లి టమోటా మార్కెట్ కు పెరిగిన టమోటా దిగుబడితో ధరపై ప్రభావం రోజు రోజుకు కనిపిస్తోంది. గత నెల 29, 30న కిలో టమోటా ధర మదనపల్లి మార్కెట్ లో రూ.డబుల్ సెంచరీకి చేరువైన టమోటా ఇప్పుడు కనిష్ఠ ధర రూ.36కు చేరడంతో రైతాంగం దిగాలు చెందుతోంది.

ఉన్నఫళంగా ధరలు పడిపోవడంతో రైతుల్లో నిరాశ వ్యక్తం అవుతోంది. ఇక మదనపల్లి మార్కెట్ లో మూడు రోజుల్లోనే టమోటా ధరల్లో ఇంత భారీ తేడాకు అనేక కారణాలు ఉన్నాయని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. మదనపల్లి మార్కెట్ కు టమోటా దిగుబడి పెరగడం, ఇతర ప్రాంతాల నుంచి కొనుగోలు చేసేందుకు బయర్ల నుంచి పోటీ లేకపోవడం ప్రధాన కారణం అంటున్నారు. ఇతర ప్రాంతాలు, పక్క జిల్లాల్లో టమోటా దిగుబడి ప్రారంభం కావడంతోనే ధరల పతనానికి కారణమంటున్నారు.

# భారత్ పౌరసత్వాన్ని వదులుకున్న వారిలో తెలుగు రాష్ట్రాల స్థానమిదే



రంగం ఏదైనా అంతర్జాతీయంగా అదరగొట్టేస్తున్న విదేశీయుల్లో ముందుంటున్నారు భారతీయులు. రాజకీయం కావొచ్చు సాంకేతిక రంగం కావొచ్చు వ్యాపారమైనా కావొచ్చు. విశ్వ వీధుల్లో తమ సత్తా చాటుతున్న భారతీయుల్లో ఎక్కువమంది తమ భారత పౌరసత్వాన్ని వదిలేసుకుంటున్న వారే. తాజాగా జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లో భాగంగా ఒక ఆసక్తికరమైన ప్రశ్నను సంధించారో ఎంపీ.

గడిచిన పన్నెండేళ్లలో భారత పౌరసత్వాన్ని వదులుకున్న వారు ఎందరు? దానికి సంబంధించిన వివరాలు రాష్ట్రాల వారీగా పేర్కొన్నారు. అదే సమయంలో ఏ సంవత్సరంలో ఎక్కువ మంది తమ పౌరసత్వాన్ని వదలుకున్నారన్న ప్రశ్నకు సమాధానాల్ని ఇచ్చారు కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ సహాయమంత్రి వి.మురళీధరన్.

తాజాగా రాజ్యసభలో అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చిన ఆయన గడిచిన పన్నెండేళ్ల కాలంలో 16,63,440 మంది తమ భారత పౌరసత్వాన్ని వదులుకున్నారని చెప్పారు.

అదే సమయంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 2014 నుంచి 2022 మధ్య కాలంలో 12,88,293 మంది తమ పౌరసత్వాన్ని సరెండర్ చేసినట్లుగా వెల్లడించారు. గడిచిన పన్నెండేళ్లలో 2022లో అత్యధికంగా పౌరసత్వాన్ని వదులుకున్నట్లుగా పేర్కొన్నారు. ఒక్క 2022లోనే 2,25,620 మంది తమ పౌరసత్వాన్ని వదులుకున్నారని రాష్ట్రాల వారీగా చూస్తే అత్యధికంగా ఢిల్లీ నిలిచింది.

ఢిల్లీ నుంచి 60,414 మంది తమ భారత పౌరసత్వాన్ని వదులుకోగా తర్వాతి స్థానంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రాతినిధ్యం వహిస్తున్న గుజరాత్ నుంచి 22,300 మంది, గోవా నుంచి 18,610 మంది మహారాష్ట్ర నుంచి 17,171 మంది, తమిళనాడు నుంచి 14,046 మంది తమ పౌరసత్వాన్ని సరెండర్ చేశారన్నారు. ఇక తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే ఏపీకి చెందిన వారి సంఖ్య ఎక్కువగా ఉండటం గమనార్హం. తెలంగాణ ప్రాంతానికి చెందిన వారు 7,256 మంది ఉంటే ఏపీ విషయానికి వస్తే 9,235 మంది ఉన్నట్లుగా మంత్రి వెల్లడించారు.

# చిన్నారి ఏడుపు ఆపడం లేదని పాల సీసాతో మద్యం పట్టించిన తల్లి



ఒక తల్లి తన బిడ్డల కోసం ప్రాణాలకు తెగించి పోరాడుతుంది. ఆఖరుకు సింహం, మొసలితో కూడా పోరాడుతుంది. అయితే, ఇక్కడ జరిగిన ఘటన మాత్రం తల్లి తనానికే మచ్చ తెచ్చేలా ఉంది. తల్లి వాత్సల్యాన్ని మర్చిపోయిన ఓ తల్లి చేసిన పనికి అందరూ ఆశ్చర్యపోతున్నారు. ఆగ్రహంతో ఆ తల్లిపై మండిపడుతున్నారు. పసికందుపై కనికరం లేని తల్లి తన నెలన్నర పాపకు పాల సీసాలో మద్యం పోసి పట్టించింది. ఈ విషయం సోషల్ మీడియా వేదికగా తీవ్ర దుమారం రేపుతోంది. దీనిపై ప్రజలు తీవ్రంగా మండిపడుతున్నారు. ఈ తల్లిని జైలులో పెట్టాలని కొందరు వినియోగదారులు మండిపడుతున్నారు. ఇది కలియుగం ఇలాంటి తల్లులే ఉంటారంటూ మరికొందరు విమర్శిస్తున్నారు. అయితే, ఈ దారుణ ఘటన అమెరికాలోని కాలిఫోర్నియాలో చోటు చేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళితే, అమెరికాలోని కాలిఫోర్నియాలో శాన్ బెర్నార్డినో శాన్ బెర్నార్డినో కౌంటీ షెరీఫ్ ప్రకారం నిందితుడి తల్లిని అరెస్టు చేశారు. ఏడువారాల పాప ఏడుపు ఆపేందుకు ఆమె ఇంతటి దారుణానికి పాల్పడింది. ఆమె తన 7 వారాల పాప సీసాలో మద్యం నింపి పట్టించింది. అమెరికాలోని లాస్ ఏంజెల్స్‌కు తూర్పున 55 మైళ్ల దూరంలో ఉన్న రియాల్టో సమీపంలో అర్ధరాత్రి 12:44 గంటలకు ఈ ఘటన చోటుచేసుకుంది. మహిళను 37 ఏళ్ల హానెస్టీ డి లా టోర్రేగా గుర్తించారు.

మహిళ కారు నడుపుతూ ఎక్కడికో వెళుతోందని, ఈ సమయంలో చిన్నారి ఏడుస్తూనే ఉందని నివేదికలో పేర్కొంది. చిన్నారి ఏడుపు ఆపేందుకు ఆమె ఆ పసికందుకు మద్యం తాగించింది. దాంతో చిన్నారి ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా మారింది. దాంతో వెంటనే చిన్నారిని ఆసుపత్రిలో చేర్చారు. తల్లిని వెస్ట్ వ్యాలీ డిటెన్షన్ సెంటర్‌లో $ 60,000 బాండ్‌పై ఉంచారు. కాగా, ఈ వార్త ట్విట్టర్‌లో వైరల్‌గా మారడంతో చాలా మంది వినియోగదారులు దీనికి ప్రతిస్పందించారు. ఒక వ్యక్తి ఇలా వ్రాశాడు - అమ్మ ఇలా చేస్తుందని నమ్మలేకపోతున్నాను. అంటే మరొకరు పోలీసులు ఆమెను అరెస్టు చేసి మంచి పని చేశారని అన్నారు. ఇటీవల సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన ఓ వీడియోలో ఓ జింక పిల్లపై మొసలి దాడికి యత్నించగా, ఆ తల్లి జింక తన ప్రాణాలను అడ్డువేసి బిడ్డను కాపాడుకుంది. బిడ్డ ప్రమాదంలో ఉందని పసిగట్టిన ఆ తల్లి జింక బిడ్డకు, మొసలికి మధ్య తన శరీరాన్ని అడ్డుపెట్టింది. అలా మొసలికి ఆహారంగా మారిపోయింది. తన ప్రాణ త్యాగంతో తన బిడ్డను రక్షించుకుంది తల్లి జింక. ఇలా తల్లి చేసే త్యాగాలను వర్ణించేందుకు మాటలు సరిపోవు.

# కోటి రూపాయల నష్ట పరిహారం చెల్లించాలంటూ సిఐటియు డిమాండ్




**పరవాడ, (విశాఖ సమాచారమ్):** పరవాడ ఎన్టీపీసీలో మృతి చెందిన కార్మిక కుటుంబాలకు ఒక్కొక్కరికి కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని గాయపడ్డ కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎన్టిపిసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం పరవాడ సినిమా హాల్ జంక్షన్లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎన్‌టిపిసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్‌టిపిసి యాజమాన్యం భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం, నిర్లక్ష్యంగా ఉండడం వలన ఈ ప్రమాదం జరిగిందని కనీసం మెయింటినెన్స్ పనులు కూడా చేపట్టకుండా కన్వీనర్ బెల్ట్ ట్రాక్ వే కుప్పకూలిన పరిస్థితి ఏర్పడింది అంటే భద్రతా వైఫల్యం కనిపిస్తోందని యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహారత్న పరిశ్రమగా ఉన్న ప్రభుత్వ రంగ పరిశ్రమలు భద్రతా వైఫల్యం చెందడం దుర్మార్గం అన్నారు. వెంటనే మరణించిన కార్మిక కుటుంబాలకు కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని, గాయపడ్డ వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని గనిశెట్టి డిమాండ్ చేశారు. అనంతరం గాయపడ్డ కార్మికులను గాజువాక ఆర్కే హాస్పిటల్‌లో గనిశెట్టి పరామర్శించారు. కార్మికుల ప్రమాదాలకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు వాళ్ళ ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లతో మాట్లాడారు. అసిఫ్ అనే కార్మికుడి కుడి చేయికి బాగా దెబ్బతిన్నదని డాక్టర్లు తెలిపారు. ఎస్.కె. ఉదయ కల్న నడుంకు దెబ్బ తగిలిందని, ఇద్దరికీ సర్జరీ చేస్తారని తోటి కార్మికులు తెలిపారు. మెరుగైన వైద్య సేవలు కార్మికులకు అందజేసి, జీతాలు ప్రతినెల చెల్లించాలని, నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎన్టిపిసి యాజమాన్యం వైఫల్యంపై జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేస్తున్నట్లు గనిశెట్టి తెలిపారు. ఇన్స్పెక్టర్ ఫ్యాక్టరీ భద్రతా వైఫల్యంపై కేసు నమోదు చేయాలని పరవాడ పోలీసులు ఎన్టిపిసి యాజమాన్యంపై నిర్లక్ష్యం భద్రత వైఫల్యంపై కేసు నమోదు చేయాలని గనిశెట్టి డిమాండ్ చేశారు.

# 79 వ వార్డులో జగనన్న సురక్ష కార్యక్రమం



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 79వ వార్డ్ లంకెలపాలెం సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా 11 రకాలు సేవలకు సంబంధించిన సర్టిఫికెట్‌లను లబ్ధిదారులకు శుక్రవారం వైకాపా వార్డ్ ఇంచార్జ్ అప్పికొండ మహాలక్ష్మి నాయుడు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు ప్రభుత్వ అధికారుల సేవలను అందించడమే ఈ కార్యక్రమం యొక్క ఉద్దేశమని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సీనియర్ నాయకులు సుందరపు అప్పారావు, వార్డ్ యూత్ ప్రెసిడెంట్ కర్రి నరసింగరావు, సచివాలయ కన్వీనర్లు యలమర్తి వెంకటరావు, కాతా నూకేష్, దిగుమర్తి కాశీరావు, పిళ్ళా శంకరరావు, సుందరపు సన్యాసిరావు, కోట్ని శ్రీను, సుందరపు ఆదిబాబు, ములుకూరి కోటి, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# "సున్నా" వడ్డీ పథకంలో డబ్బు జమ



**శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్):** నాలుగో విడత వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం కింద పొదుపు మహిళల ఖాతాల్లో వడ్డీ డబ్బును సీఎం జగన్ జమ చేసే కార్యక్రమానికి శ్రీకాకుళం జిల్లా అంబేద్కర్ ఆడిటోరియం నుంచి హాజరైన మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాస్.

రాష్ట్రవ్యాప్తంగా అర్హత గల 9.48 లక్షల స్వయం సహాయక సంఘాల్లోని 1,05,13,365 మంది అక్క చెల్లెమ్మలు బ్యాంకులకు రూ.1,353.76 కోట్ల వడ్డీని రీయింబర్స్ చేస్తూ వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్న ముఖ్యమంత్రి.

వైఎస్సార్ సున్నావడ్డీ పథకంలో ఇప్పటివరకు అందించిన మొత్తం రూ.4,969.05 కోట్లు అవుతుంది.

జిల్లా నుంచి పాల్గొన్న జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లటకర్, జాయింట్ కలెక్టర్ నవీన్, డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, కళింగ కోమటి కార్పొరేషన్ చైర్మన్ అందవరపు సూరిబాబు, పొందర కూరాకుల కార్పొరేషన్ చైర్ పర్సన్ రాజాపు హైమావతి, డిఆర్డిఏ పిడి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి దర్శనానికి 18 గంటలు



**తిరుపతి:** తిరుమల తిరుపతి భక్తులతో కిటకిటలాడుతుంది. ఈ క్రమంలోనే శుక్రవారం భక్తుల రద్దీ పెరిగింది. అన్ని కంపార్ట్‌మెంట్‌లు నిండిపోయి భక్తులు క్యూలైన్ వెలుపలకు వచ్చేశారు. స్వామివారి దర్శనానికి 18 గంటల సమయం పట్టింది. ఇక గురువారం శ్రీవారిని 57,443 మంది భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి హుండీ ఆదాయం రూ.3.9 కోట్లు వచ్చినట్టు తిరుమల తిరుపతి దేవస్థానం వెల్లడించింది. శ్రీవారికి 28,198 మంది భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

# సీఎం సభకు తరలివెళ్లిన సెర్ప్ ఉద్యోగులు

**విజయనగరం:** అన్ని వర్గాల సంక్షేమం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లక్ష్యమని, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఉద్యోగులు ఏ సమస్య తమ దృష్టికి తెచ్చినా, సిఎం సానుకూల నిర్ణయం తీసుకుంటారని కొనియాడారు.

తమ సమస్యలపై స్పందించి, 23 శాతం ఫిట్ మెంట్ మంజూరు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగ్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపేందుకు జిల్లా నుంచి సెర్ఫ్ ఉద్యోగులు అంబేద్కర్ కోనసీమ జిల్లా బయలుదేరి వెళ్ళారు. శుక్రవారం అమలాపురంలో జరిగే సున్నా వడ్డీ విడుదల కార్యక్రమంలో, వీరంతా ముఖ్య మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలుపుకుంటారు. వీరు వెళ్తున్న బస్సును జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు గురువారం రాత్రి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి ఎ.కళ్యాణ చక్రవర్తి, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# కొత్త చట్టాలొస్తున్నాయ్



దేశంలో ఇప్పటివరకు ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ), క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సీఆర్పీసీ), ఎవిడెన్స్ యాక్ట్ ఉన్నాయి. ఇకపై వీటికి కాలంచెల్లనుంది. కొత్త చట్టాలు రానున్నాయి.

దాదాపు 80 ఏళ్లుగా భారతీయ సమాజంలో తెలిసిన పేర్లు ఐపీసీ, సీఆర్పీసీ. వీటితో పాటు సాక్షి చట్టం (ఎవిడెన్స్ యాక్ట్) కూడా ఉంది. అనేక కేసుల్లో, వాదనల్లో, కోర్టుల తీర్పుల్లో, పత్రికల్లో ఈ పేర్లు వినే ఉంటారు. ఓ కేసులో నేరం నిరూపణ అయినవారికి శిక్షలు విధించే సమయంలో ఐపీసీ పేరు ఎక్కువగా వినిపించేది. ఇప్పుడు ఈ మూడు చట్టాలకు మంగళం పాడనుంది కేంద్ర ప్రభుత్వం. వీటి స్థానంలో కొత్తగా చట్టాలను తెస్తోంది. దీనికి సంబంధించి మూడు బిల్లులను లోక్ సభలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా శుక్రవారం ప్రవేశపెట్టారు.

**ఈ సమావేశాల్లో అన్నీ కీలకమే** పార్లమెంటు కొత్త భవనంలో తొలిసారిగా సమావేశాలు జరుగుతున్నాయి. వర్షాకాల సమావేశాలకు శుక్రవారం చివరి రోజు. గత నెల 20న ప్రారంభమైన సమావేశాలకు ఆది నుంచి మణిపూర్ అంశం అడ్డుతగిలింది. ఈశాన్య రాష్ట్రం పరిస్థితులపై చర్చ జరపాలంటూ ప్రతిపక్ష ఇండియా కూటమి గట్టి పట్టు పట్టింది. అవిశ్వాస తీర్మానమూ ప్రవేశపెట్టింది. చివరకు గురువారం అది వీగిపోయింది. ప్రధాని మోదీతో మణిపూర్‌పై మాట్లాడించాలన్న ప్రతిపక్షాల పట్టు మాత్రం నెరవేరింది.

ఈ సమావేశాల్లో అన్నీ కీలకమే పార్లమెంటు కొత్త భవనంలో తొలిసారిగా సమావేశాలు జరుగుతున్నాయి. వర్షాకాల సమావేశాలకు శుక్రవారం చివరి రోజు. గత నెల 20న ప్రారంభమైన సమావేశాలకు ఆది నుంచి మణిపూర్ అంశం అడ్డుతగిలింది. ఈశాన్య రాష్ట్రం పరిస్థితులపై చర్చ జరపాలంటూ ప్రతిపక్ష ఇండియా కూటమి గట్టి పట్టు పట్టింది. అవిశ్వాస తీర్మానమూ ప్రవేశపెట్టింది. చివరకు గరువారం అది వీగిపోయింది. ప్రధాని మోదీతో మణిపూర్‌పై మాట్లాడించాలన్న ప్రతిపక్షాల పట్టు మాత్రం నెరవేరింది.

**ఇంగ్లిష్ తీసేసి భారతీయ పేర్లు:** నేర- న్యాయ వ్యవస్థలో కీలక మార్పునకు సిద్ధమైన కేంద్రం ఐపీసీ, సీఆర్పీసీ, ఎవిడెన్స్ చట్టాల స్థానంలో తీసుకొస్తున్న చట్టాలకు భారతీయ పేర్లను పెట్టింది కేంద్ర ప్రభుత్వం. భారతీయ న్యాయ సంహిత-2023, భారతీయ నాగరిక సురక్ష సంహిత-2023, భారతీయ సాక్ష్య పేరిట తెచ్చిన ఈ బిల్లులను పరిశీలన కోసం పార్లమెంటరీ స్థాయీ సంఘానికి పంపిస్తామని అమిత్ షా చెప్పారు ఐపీసీ, సీఆర్పీసీ, ఎవిడెన్స్ చట్టాలను బ్రిటిష్ కాలం నాటి చట్టాలుగా షా అభివర్ణించారు. ఆంగ్లేయులు వారి పాలనను కాపాడుకోవడం, మరింత బలోపేతం కావడం, అడ్డు వచ్చినవారిని శిక్షించడమే లక్ష్యంగా ఈ బిల్లులను ప్రవేశపెట్టారని విమర్శించారు. అంతేగాని బాధితులకు న్యాయం చేయడం వాటి ఉద్దేశం కాదని పేర్కొన్నారు.

**న్యాయం అందిచడమే కొత్త చట్టాల లక్ష్యం:** ఐపీసీ, సీఆర్పీసీ, ఎవిడెన్స్ యాక్ట్‌ల స్థానాల్లో ప్రవేశపెట్టనున్న చట్టాలు పౌరుల హక్కులను కాపాడతాయని అమిత్ షా వివరించారు. బిల్లులు ప్రవేశపెట్టిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ'శిక్ష వేయడం కాదు న్యాయం అందించడం కొత్త చట్టాల లక్ష్యం. అయితే నేరాలను అరికట్టే లక్ష్యంతో శిక్షలు ఉంటాయి' అని స్పష్టం చేశారు. మొత్తానికి బ్రిటిషర్ల కాలం ఐపీసీ, సీఆర్పీసీలకు ఇలా కాలంచెల్లింది. వాటి ప్రక్షాళనకు ఎట్టకేలకు మోక్షం కలిగింది.

# పోగొట్టుకున్న ఫోన్ దొరకాలంటే ఇలా చేయండి.. పోలీసుల సూచన



పొరపాటున పోగొట్టుకున్నా, జేబు దొంగలు కాజేసినా.. పోయిన ఫోన్ తిరిగి దొరకడం దాదాపుగా అసాధ్యమేనని చాలామంది నమ్ముతారు. ఫోన్ పోయిందంటూ పోలీస్ కంప్లైంట్ చేయడం వృథా ప్రయాసగా భావించే వాళ్లు కూడా ఎక్కువే.. అయితే, ప్రస్తుతం పరిస్థితులు మారాయి. పోయిన ఫోన్ భద్రంగా మీ ఇంటికి నడిచొస్తుందని పోలీసులు చెబుతున్నారు. అపనమ్మకం పెట్టుకోకుండా ఫిర్యాదు చేయడంతో పాటు తాము చెప్పినట్లు చేస్తే మీరు పోగొట్టుకున్న ఫోన్ దొరుకుతుందని పోలీసులు అంటున్నారు. ఇలా పోయిన, కొట్టేసిన ఫోన్లను రికవరీ చేయడంలో దేశంలోనే తెలంగాణ పోలీసులది నెంబర్ వన్ స్థానమని వివరించారు.

సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (సీఈఐఆర్) వెబ్‌సైట్ అందుబాటులోకి రావడంతో మొబైల్ ఫోన్ల రికవరీ శాతం బాగా పెరిగిందని పోలీసులు చెప్పారు. మొబైల్ పోగొట్టుకున్నా, ఎవరైనా మీ ఫోన్‌ను కొట్టేసినా ముందుగా చేయాల్సింది దగ్గర్లోని మీసేవ సెంటర్‌కు వెళ్లి పోలీస్ కంప్లైంట్ ఇవ్వాలని సూచించారు. ఆ ఫిర్యాదు కాపీతో అదే నెంబర్‌తో కొత్త సిమ్ తీసుకోవాలని చెప్పారు. దీంతో పాత నెంబర్ (పోగొట్టుకున్న ఫోన్ లోని) బ్లాక్ అయిపోతుంది, ఫోన్ మాత్రం పనిచేస్తుందని వివరించారు. అనంతరం సీఈఐఆర్ వెబ్ పోర్టల్ లోకి వెళ్లి బ్లాక్ లేదా లాస్ట్ మొబైల్ ఆప్షన్ పై క్లిక్ చేయాలని చెప్పారు. పోయిన ఫోన్ లో సేవ్ చేసిన కొన్ని నెంబర్లు, ఈఎంఐ నెంబర్ సహా అడిగిన వివరాలను నమోదు చేయాలన్నారు. ఫిర్యాదు అందిన 24 గంటల్లోనే ఆ ఫోన్ ను బ్లాక్ చేస్తామని పోలీసులు వివరించారు.

మీ ఫోన్ దొరికిన వాళ్లు లేదా కొట్టేసిన వాళ్లు అందులో కొత్త సిమ్ వేసి వాడుకునేందుకు ప్రయత్నిస్తారని పోలీసులు చెప్పారు. దీంతో ఆ సిమ్ నెంబర్, ఫోన్ ఉన్న లొకేషన్ వివరాలతో పోలీసులతో పాటు బాధితుడికీ మెసేజ్ వస్తుందని వివరించారు. ఆ నెంబర్ కు కాల్ చేసి ఫోన్ తిరిగివ్వాలని లేదంటే దొంగతనం కేసు నమోదు అవుతుందని హెచ్చరిస్తామని పోలీసులు తెలిపారు. దీంతో వెంటనే ఫోన్ ను తీసుకొచ్చి ఇచ్చేస్తున్నారని, గడిచిన మూడు నెలల వ్యవధిలోనే ఇలా 7 వేల ఫోన్లను తిరిగి బాధితులకు అప్పగించామని వివరించారు.

## ఒరిజినల్ పాలు అని తెగ తాగేస్తున్నారా? అయితే, జాగ్రత్త.. ఇది చూసైనా అలర్ట్ అవ్వండి



యదాద్రి భువనగిరి: యాదాద్రి భువనగిరి జిల్లాలో కల్తీ పాలు దందా జోరుగా సాగుతోంది. కొందరు పాల వ్యాపారులు కల్తీ పాలు తయారు చేస్తూ ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. కల్తీ పాలతో ప్రజలకు తీవ్ర అనారోగ్యం కలుగుతుందని తెలిసినా అవి ఏ మాత్రం పట్టనట్లు తమ పని చేసుకుంటూ పోతున్నారు. యాదాద్రి జిల్లాలో కల్తీ పాల తయారీ కలకలం రేపుతోంది.

యాదాద్రి జిల్లా పాడి పరిశ్రమకు పెట్టింది పేరు. హైదరాబాద్‌కు అతి సమీపాన ఉండడంతో నిత్యం లక్షలాది లీటర్ల పాలు హైదరాబాద్ కు ఎగుమతి అవుతున్నాయి. వేలాది కుటుంబాలు పాల ఉత్పత్తి పైనే ఆధారపడి జీవిస్తున్నారు. వందలాది మంది ఈ పాల వ్యాపారం మీదనే ఆధారపడి ఉంటున్నారు. కొందరు కేటుగాళ్లు మాత్రం ఈ పాలను కల్తీ చేస్తూ అక్రమార్జనకు పాల్పడుతున్నారు. ముఖ్యంగా జిల్లాలో విచ్చలవిడిగా కల్తీపాల తయారీ ప్రధానంగా బొమ్మలరామారం, బీబీనగర్, భువనగిరి, భూదాన్ పోచంపల్లి, చౌటు ప్పల్ మండలాల్లో ఈ దందా కొనసాగుతున్నది.

ఇటీవల కాలంలో కల్తీ పాల తయారీపై రాచకొండ ఎస్ఓటీ పోలీసులు నిఘా పెట్టి ఉక్కుపాదం మోపుతున్నారు. జనవరి నుంచి ఇప్పటి వరకు రాచకొండ కమిషనరేట్, యాదాద్రి భువనగిరి జోన్ ఎస్ఓటీ పోలీసుల నిర్వహించిన దాడుల్లో దాదాపు 11 చోట్ల అక్రమాలు బయట పడ్డాయి. గతంలో అనేక సార్లు పోలీసులు దాడులు చేసి నిర్వాహకులను అరెస్ట్ చేసిన ఘటనలు చాలానే ఉన్నాయి. ముఖ్యంగా కల్తీ పాలను గుట్టు చప్పుడు కాకుండా పెద్ద ఎత్తున హైదరాబాద్‌కు సరఫరా చేస్తున్నారు. తాజాగా చౌటుప్పల్ మండలం కైతాపురంలో కల్తీ పాలు తయారు చేస్తున్నారన్న సమాచారంతో పాల వ్యాపారి మల్లారెడ్డి ఇంటిపై రాచకొండ ఎస్ఓటి పోలీసులు దాడులు చేశారు. కల్తీ పాలు తయారు చేస్తున్న మల్లారెడ్డిని అదుపులోకి తీసుకోవడంతో పాటు 60 లీటర్ల కల్తీ పాలు, 500మి. లీ హైడ్రోజన్ పెరాక్సైడ్, 4 కేజీల దోల్బార్ స్కిమ్ పాల పౌడర్‌ను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కేటుగాళ్లు యూరియా, డిటర్జెంట్ పౌడర్, బేకింగ్ సోడా, రిఫైండ్ ఆయిల్, కొన్ని రకాల కెమికల్స్ తోకల్తీ పాలను తయారు చేస్తున్నారు. మరికొందరు కేటుగాళ్లు మాత్రం గేదెలకు ఆక్సిటోస్ ఇంజక్షన్లను ఇచ్చి పాలను తయారు చేస్తున్నారు. అయితే కల్తీ పాలను దీర్ఘ కాలంగా తాగడం వల్ల ప్రాణాంతక క్యాన్సర్, కాలేయం, మెదడు సంబంధిత వ్యాధులతో పాటు ఇతర దుష్ప్రరిణామాలు తలెత్తే ప్రమాదం ఉందని డాక్టర్లు చెబుతున్నారు.

# నూకాంబికా ఆలయంలో జయవీర్ జన్మదిన వేడుకలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయంలో ఆలయ పర్యవేక్షకులు వైసీపీ యువ నాయకులు దాడి జయవీర్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. జయవీర్ కుటుంబ సభ్యులతో ముందుగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుటుంబ సమేతంగా తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భం గా ఆలయ మండపంలో వేద పండితులు మంత్రోచ్చారణలతో ఆశీర్వదించారు. అనంతరం అమ్మవారి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అందజేశారు. సిబ్బంది అభి మానులు ఘనంగా ముందుగా స్వాగతం పలికారు. ఆలయ ఈవో బండారు ప్రసాద్ వేద పండితులతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



# 'హర్‌ఘర్ తిరంగా' బైక్ ర్యాలీలో కేంద్ర మంత్రులు



'హర్‌ఘర్ తిరంగా' అభియాన్ 2.0లో భాగంగా శుక్ర వారం న్యూఢిల్లీలోని ప్రగతి మైదాన్ నుంచి 'హర్ ఘర్ తిరంగా' బైక్ ర్యాలీని ఉపాధ్యక్షుడు జగదీప్ ధన్‌ఖర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ ప్రగతి మైదాన్ నుంచి ప్రారంభమై ఇండియా గేట్ సర్కిల్ మీదుగా మేజర్ ధ్యాన్‌చంద్ స్టేడియం వద్ద ముగిసింది. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, అనురాగ్ ఠాకూర్, శోభా కరంద్లాజే, మీనాక్షి లేఖి తదితరులు పాల్గొన్నారు.

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ 15 ఆగస్టు నాడు దేశవ్యాప్తంగా అందరి ఇండ్లు, ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, పరిశ్రమలు, విద్యాసంస్థలు, ఆసుపత్రులు ఇలా ప్రతిచోటా జాతీయ జెండా ఎగరేయాలని కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి కిషన్ రెడ్డి, దేశ ప్రజలను కోరారు. తెలుగు ప్రజలు కూడా తమ తమ ప్రాంతాల్లో జరిగే ఇలాంటి ర్యాలీల్లో స్వచ్ఛందంగా భాగస్వామ్యులై.. జాతీయభావనను ప్రదర్శించాలని కిషన్ రెడ్డి కోరారు. స్వాతంత్ర్య దినోత్సవమైన ఆగస్టు 15న దేశ పౌరులు తమ ఇళ్ల వద్ద త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని కేంద్ర మంత్రి జి కిషన్‌రెడ్డి అన్నారు. రూ. 25తో జాతీయ జెండాను కొనుగోలు చేయవచ్చని ప్రభుత్వం ప్రకటించిందని గుర్తు చేశారు. పౌరులలో దేశభక్తి, జాతీయతను పెంపొందించడం ఈ కార్యక్రమ ముఖ్య లక్ష్యమన్నారు. ప్రజల హృదయాలలో దేశభక్తి భావనను నింపడం, భారతదేశ ప్రయా ణాన్ని, దేశానికి గర్వకారణంగా నిలచిన వ్యక్తులను స్మరించు కోవడం ఈ ప్రచారం వెనుక ఉన్నప్రధాన ఆలోచన అని తెలిపారు.

ఆజాదీ కా అమృత్ మహెూత్సవ్ ఆధ్వర్యంలో ఆగస్టు 13 నుండి 15 వరకు దేశవ్యాప్తంగా 'హర్ ఘర్ తిరంగ' జరుపుకోనున్నట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపింది. ఏకేఏఎం అనేది భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 75 సంవత్సరాల జ్ఞాపకార్థం కొనసాగుతున్న వేడుక. స్వాతంత్ర్య పోరాటం, ఈ దేశం సాధించిన మైలురాళ్లపై దృష్టి సారించడం ఈ ర్యాలీ ముఖ్య లక్ష్యం అని మంత్రిత్వ శాఖ తెలిపింది.

గత సంవత్సరం, ఈ ప్రచారం అపారమైన విజయాన్ని సాధించింది, దీనిలో కోట్లాది గృహాలు భౌతికంగా తమ ఇళ్ల వద్ద 'తిరంగ'ను ఎగురవేశారు మరియు 'హర్ ఘర్ తిరంగా' వెబ్‌సైట్‌లో ఆరు కోట్ల మంది సెల్ఫీలను అప్‌లోడ్ చేసారు" అని పేర్కొంది.

పోస్టాఫీసుల ద్వారా 1.6 లక్షల జాతీయ జెండాల విక్రయం జరిగింది.

భారత ప్రభుత్వం గత ఏడాది 'ఆజాదీ కా అమృత్ మహెూత్సవ్' ఆధ్వర్యంలో 'హర్ ఘర్ తిరంగ' ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ ప్రచారం 2022లో భారీ విజయాన్ని సాధించింది. ఇక్కడ 230 మిలియన్ల కుటుంబాలు భౌతికంగా తమ ఇళ్ల వద్ద త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. 60 మిలియన్ల మంది HGT వెబ్‌సైట్‌లో సెల్ఫీలను అప్‌లోడ్ చేశారు. 'హర్ ఘర్ తిరంగ' ప్రచారాన్ని పురస్కరించుకుని ఈ సంవత్సరం, ఇండియా పోస్ట్ తన 1.6 లక్షల పోస్టాఫీసుల ద్వారా జాతీయ జెండాలను విక్రయిస్తున్నట్లు ప్రభుత్వం గతంలోనే వెల్లడించింది.

# బ్యాంకుల నుండి ఖాతాదారుల ప్రమేయం లేకుండా మాయమవుతున్న డబ్బులు

సైబర్ నెరగాళ్లు రెచ్చిపోతున్నారు. విశాల్ నటించిన అభిమన్యుడు సినిమాను తలపించేలా ఖాతాదారుల ప్రమేయం లేకుండా అకౌంట్లో నుండి డబ్బులను మాయం చేస్తున్నారు. ఆత్మకూరు పట్టణంలోని SBI, యూనియన్ బ్యాంక్. కొత్తపల్లిలోని SBI, బ్యాంక్ కు చెందిన పలు ఖాతాదారుల అకౌంట్‌లో ఈనెల 5 నుండి ఆత్మకూరు పరిసర ప్రాంతాల్లో ఇప్పటివరకు సుమారు 70 మంది ఖాతాదారుల నుండి లక్షల రూపాయలలో డబ్బులు విత్ డ్రా కావడంతో బాధితులు బ్యాంకులు, పోలీస్ స్టేషన్ చుట్టూ పరుగులు తీస్తున్నారు. కష్టపడి సంపాదించి దాచుకున్న సొమ్మును బ్యాంకుల్లో తమకు తెలియకుండానే సైబర్ నేరగాళ్లు దోచుకోవడంతో ఖాతాదారులు లబోదిబోమంటున్నారు. ప్రభుత్వ పథకాల కోసం, ఆధార్ అప్డేట్, ఇతర అవసరాల కోసం వేసిన వేలిముద్రలను అక్రమంగా ఉపయోగించుకుని పేదలు, నిరక్షరాస్యులను టార్గెట్ చేస్తూ వారి అకౌంట్లో ఉన్నటువంటి డబ్బులను సైబర్ నేరగాళ్లు కొల్లగొడుతున్నారు.

తాము డబ్బు తీసుకోకున్నా ఖాతాల నుంచి నగదు విత్ డ్రా చేసినట్లు మొబైల్ ఫోన్లకు సందేశం రావడంతో బాధితులు బ్యాంకులకు, పోలీస్ స్టేషన్ చుట్టూ పరుగులు తీస్తున్నారు. ఖాతాదారులు బ్యాంకుల వద్దకు వెళ్లి విచారిస్తే వినియోగదారుల సేవా కేంద్రాల ద్వారా డబ్బులు తీసుకున్నట్లు నిర్ధారణ అయ్యింది. ఇటీవల చాలామంది మహిళల ఖాతాల్లో అమ్మ ఒడి నగదు జమైంది. చాలామంది సీఎస్పీ కేంద్రాలకు వెళ్లి డబ్బులు తీసుకున్నారు. బ్యాంకుల్లో రద్దీ అధికంగా ఉండటం, సర్వర్లు పని



చేయకపోవడంతో కొందరు సీఎస్పీ కేంద్రాలను సంప్రదించారు. ఇలా ప్రభుత్వ పథకాల కోసం, ఆధార్ అప్డేట్ చేసుకునే సమయంలో వేలిముద్రలు వేశామని కొంతమంది బాధితులు చెబుతున్నారు. వారి ఆధార్, వ్యక్తిగత వివరాలు బహిర్గతం కావడంతో ఆధునిక సాంకేతికను వినియోగించి వేలిముద్రలు చోరీ చేసి నగదు తస్కరిస్తున్నారని నిపుణులు చెబుతున్నారు. మరికొందరు స్థలాలు పొలాల రిజిస్ట్రేషన్ కోసం రిజిస్ట్రేషన్‌లో వేలిముద్రలు వేసామని అక్కడ ఏమైనా పొరపాటు జరిగిందని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

కష్టపడి సంపాదించి బ్యాంకుల్లో దాచుకున్న సొమ్మును తమకు తెలియకుండానే ఇతరులు దోచుకోవడంతో ఖాతాదారులు కలవరం చెందుతున్నారు. ప్రభుత్వ పథకాల కోసం, ఆధార్ అప్డేట్, ఇతర అవసరాల కోసం వేసిన వేలిముద్రలను అక్రమంగా ఉపయోగించుకుని తాము డబ్బు తీసుకోకున్నా ఖాతాల నుంచి నగదు విత్ డ్రా చేసినట్లు మొబైల్ ఫోన్లకు సందేశం రావడంతో బాధితుల బ్యాంకులకు పరుగులు తీస్తున్నారు.


ఆత్మకూరు పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాలకు చెందిన పలువురి బ్యాంకు ఖాతాల నుంచి వరుసగా మూడు రోజులపాటు నగదు తీసుకున్నారు. ఒక్కొక్కరి ఖాతా నుంచి రూ.6,500 రూ.7,000, రూ.9000 రూ.11,000, రూ.20,000 తీసుకున్నారు.

మండలంలోని బైర్లూటి, నాగలూటి గూడేలకు చెందిన నలుగురు ఖాతాల నుంచి 30 వేలు, రూ.40 వేలు, రూ.50 వేలు జిల్లా చొప్పున దోచుకున్నారు. ఖాతాదారుల్లో ఇప్పటి వరకు సుమారు 70 మంది బాధితులను ఉన్నట్టు సమాచారం ఖాతాదారులు బ్యాంకుల వద్దకు వెళ్లి విచారిస్తే వినియోగదారుల సేవా కేంద్రాల ద్వారా డబ్బులు తీసుకున్నట్లు నిర్ధారణ అయ్యింది. ఇటీవల చాలామంది మహిళల ఖాతాల్లో అమ్మఒడి నగదు సీఎస్పీ కేంద్రాలకు వెళ్లి డబ్బులు తీసుకున్నారు. బ్యాంకుల్లో రద్దీ అధికంగా ఉండటం, సర్వ పని చేయకపోవడంతో కొందరు సిఎస్పీ కేంద్రాలను సంప్రదించారు. ఇలా ప్రభుత్వ పథకాల కోసం, ఆధార్ అప్డేట్ చేసుకునే సమయంలో వేలిముద్రలు వేశామని చొప్పన కొంతమంది బాధితులు చెబుతున్నారు. ఆధార్, వ్యక్తిగత వివరాలు బహిర్గతం కావడంతో ఆధునిక వినియోగించి వేలిముద్రలు చోరీ చేసి నగదు తస్కరిస్తున్నారని నిపుణులు చెబుతున్నారు. కొసమెరుపు ఏమిటంటే ఆత్మకూరు SBIలో పనిచేస్తున్న పీల్డ్ అపిసర్ ఇంట్లో నలుగురి ఖాతల నుండి అమౌంట్ కట్ కావడం విశేషం.

# చిరంజీవిని ఉద్దేశించి వైసీపీ ఎమ్మెల్యే ద్వారంపూడి ఆసక్తికర వ్యాఖ్యలు

మెగాస్టార్ చిరంజీవిని ఉద్దేశించి వైసీపీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చిరంజీవి మళ్లీ రాజకీయాల్లో వస్తారని తాను భావించడం లేదని ఆయన అన్నారు. రాజకీయాలకు సరిపోనని భావించే చిరంజీవి పాలిటిక్స్‌కు దూరమయ్యారని, పూర్తిగా సినిమాలపైనే దృష్టి సారించారని చెప్పారు. వరుసగా సినిమాలు చేస్తూ అభిమానులను అలరిస్తున్నారని అన్నారు. చిరంజీవికి సినిమాల్లోనే సౌకర్యంగా ఉంటుందని చెప్పారు. ఏపీ ప్రభుత్వంపై చిరంజీవి చేసిన వ్యాఖ్యలు కలకలం రేపిన సంగతి తెలిసిందే.

రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి సారించాలని పిచ్చుకపై బ్రహ్మాస్త్రంలా సినిమాలపై ఎందుకు పడుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో చిరుపై వైసీపీ మంత్రులు విమర్శనాస్త్రాలను ఎక్కు పెడుతున్నారు.



# నియోజకవర్గ సమస్యలపై కార్యాచరణ తెలపాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా సమీక్ష సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలపై అధికారులు చేపట్టిన కార్యాచరణ వివరాలను తెలియజేయాలని జిల్లా ఇన్చార్జి మంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్న దొర అధికారులను ఆదేశించారు. శుక్రవారం చోడవరం నియోజకవర్గ అభివృద్ధిపై జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ సభలో తీసుకున్న నిర్ణయాలపై వెంటనే కార్యాచరణ మొదలు పెట్టాలన్నారు. తరువాత చేపట్టిన చర్యలపై ఎప్పటికప్పుడు నివేదికలు (యాక్షన్ టేకెన్ రిపోర్ట్) ఇవ్వాలన్నారు. ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు వివిధ శాఖల అధికారుల సహాయ సహకారాలు ముఖ్యమని చెప్పారు. అదృష్టవశాత్తు అనకాపల్లి జిల్లాలో అంకిత భావంతో పని చేసే అధికారులు ఉన్నారని, సమన్వయంతో అనకాపల్లి జిల్లాను అభివృద్ధి క్రమంలో మొదటి స్థానంలోనికి తీసుకువెళ్లాలని అన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గారి ఆలోచనతో చేపట్టిన నియోజకవర్గ సమీక్ష డిడిఆర్సీ కన్నా మంచి ఫలితాలను ఇస్తున్నదన్నారు. జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి సమీక్షను ప్రారంభిస్తూ ప్రతివారం జగనన్న సురక్ష కార్యక్రమంలో జిల్లాలోని సమస్యలపై వచ్చిన దరఖాస్తులను పరిష్కరిస్తున్నామన్నారు. అదేవిధంగా మండల గ్రామస్థాయిలో కూడా అర్జీలు స్వీకరిస్తున్నట్లు చెప్పారు. అంతేకాకుండా ప్రతివారం నియోజకవర్గ శాసనసభ్యులు ఇన్చార్జి మంత్రివర్యులతో అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్నామని ఇప్పటివరకు మూడు నియోజకవర్గాలు పూర్తవగా చోడవరం నాలుగో నియోజకవర్గం అని చెప్పారు. నియోజకవర్గ సమీక్షలో ఎమ్మెల్యేలు సూచించిన సమస్యలను వేగంగా పరిష్కరించాలన్నారు. అందుకు గల సాధ్యాసాధ్యాలను గూర్చి తెలియజేయాలన్నారు.

ఎమ్మెల్యే ధర్మ శ్రీ ముఖ్యంగా రోడ్లను గూర్చి వివరిస్తూ చోడవరం నియోజకవర్గంలో కొన్నిచోట్ల రోడ్ల పరిస్థితి బాగాలేదని చెప్పారు. దీనిపై అధికారులు స్పందిస్తూ ప్రభుత్వానికి నివేదికలు పంపామని కొన్నింటికి మంజూరు కూడా లభించిందని చెప్పారు. అదేవిధంగా వెంకన్నపాలెంలో పిహెచ్సి ఏర్పాటు చేయాలని, జగనన్న కాలనీల గృహాల నిర్మాణంలో అయినా కోర్టు కేసులను వీలైనంత వేగంగా పరిష్కరించాలని కోరారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి అసిస్టెంట్ కలెక్టర్ బి.స్మరణ రాజ్ ముఖ్య ప్రణాళికాధికారి జి. రామారావు, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఏ. హేమంత్, డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రావణ్ కుమార్, ఈ ఈ పంచాయతీరాజ్ వీర నాయుడు, గృహ నిర్మాణ శాఖ పిడి రమామణి, ఆర్ అండ్ బి ఈఈ రమేష్, డిపిఓ శిరీష రాణి, ఇతర శాఖల జిల్లా అధికారులు, చోడవరం నియోజకవర్గం వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఉజ్వల భవిష్యత్ కోసం వై.యస్.ఆర్ సున్నా వడ్డీ




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహిళల ఆర్థిక ప్రగతే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున పేర్కొన్నారు. వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం మహిళల పాలిట వరమని, ఆ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకొని మంచి వృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. శుక్రవారం ఉదయం ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పట్టణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని వై.ఎస్.ఆర్. సున్నా వడ్డీ పథకంలో భాగంగా స్వయం సహాయ సంఘాల సభ్యులకు నాలుగవ విడత నిధులను వర్చువల్ విధానంలో ప్రారంభించారు.

జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున ,గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జె.సుభద్ర తదితరులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు ఎన్నో విధాలా కృషి చేస్తోందని అందులో వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం ప్రధానమైనదని పేర్కొన్నారు. మహిళల ఉజ్వల భవిష్యత్ కోసం వై.యస్.ఆర్ సున్నా వడ్డీతో ఆర్థిక చేయూత లభిస్తుందన్నారు. 2021-22 ఆర్థిక సంవత్సరంలో సకాలంలో వాయిదా చెల్లించిన అన్ని సంఘాలకు సున్నా వడ్డీ వర్తిస్తుందన్నారు. ఈ పథకం ద్వారా జిల్లాలోని 31,660 స్వయం సహాయక సంఘాల్లోని అక్కచెల్లెమ్మలకు నాలుగవ విడత సాయంలో భాగంగా రూ.49.77 కోట్ల ప్రయోజనం చేకూరిందని తెలిపారు. విశాఖపట్టణం జిల్లా రూరల్ పరిధిలోని ఆనందపురం, భీమునిపట్నం, పద్మనాభం, పెందుర్తి మండలాల్లోని 4,887 స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.7.03 కోట్లు, అర్బన్ పరిధిలో 26,773 సంఘాలకు గాను రూ.42.75 కోట్లు మొత్తం కలిపి రూ.49.77 కోట్లు మహిళా సభ్యుల ఖాతాలకు జమయ్యాయని పేర్కొన్నారు. మహిళలకు అగ్రస్థానం కల్పిస్తూ ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు.

రేఖవాణిపాలెంకు చెందిన ఎ.మణి మాట్లాడుతూ వైయస్ఆర్ సున్నా వడ్డీ ద్వారా వస్తున్న సొమ్మును పాల వ్యాపారం చేసుకోవడానికి ఉపయోగిస్తున్నా అన్నారు. తనకు 4వ విడత ద్వారా 12,500 లబ్ది చేకూరుతుందన్నారు. నాన్న గారికి ఫించను అందుతుందని 1వ తేది తెల్లవారుజామున వాలంటీరు తలుపు తట్టి ఫించను ఇస్తున్నారని, చాలా సంతోషంగా ఉందన్నారు.

వేములవలసకు చెందిన కె.జానకి మాట్లాడుతూ తమ కుటుంబం వడ్రంగి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తారని, వైయస్ఆర్ సున్నా వడ్డీ ద్వారా అందుతున్న సొమ్ము మాకు ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు. తన కొడుకుకి ఫీజు రీయంబర్స్మెంట్ వచ్చిందని, అమ్మగారికి వైయస్ఆర్ ఫించన్ అందు తుందన్నారు. తనకు వైయస్ఆర్ ఆసరా ద్వారా 13,500 కూడా లబ్ధి చేకూరిందన్నారు. ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

అనంతరం మహిళా సంఘ సభ్యులకు జిల్లా కలెక్టర్ ప్రజాప్రతినిధులతో కలిసి సున్నావడ్డీ పథకం మెగా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఎ పిడి శోభారాణి, అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్ పీడీ కె.వి. పాపునాయుడు, వివిధ మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఫాస్ట్ ఫుడ్ వద్దు -ఫోర్టిఫైడే ముద్దు: జిల్లా పరిషత్ చైర్మన్



**విజయనగరం:** ఫోర్టిఫైడ్ బియ్యాన్ని తయారు చేయడం పెద్ద ప్రక్రియని, అయినప్పటికీ మహిళల, పిల్లల ఆరోగ్యం కోసం ప్రభుత్వం కోట్ల రూపాయలను ఖర్చు చేసి ప్రజా పంపిణీ ద్వారా ఉచితంగా ఫోర్టిఫైడ్ బియ్యం సరఫరా చేస్తోందని జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ మజ్జి శ్రీనివాస రావు తెలిపారు. ఈ బియ్యాన్ని ప్రజలంతా తప్పకుండా వినియోగించాలని అన్నారు. పౌర సరఫరాల ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక రెవిన్యూ హెూంలో ఫోర్టిఫైడ్ బియ్యంతో చేసిన వంటకాల ప్రదర్శన నిర్వహించా రు. ఈ ప్రదర్శనలో జిల్లా నలు మూలల నుండి 104 స్టాల్స్ లో మహిళలు ఫోర్టిఫైడ్ బియ్యంతో చేసిన పలు రకాల సాంప్రదాయ వంటకాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ముఖ్య అతిధిగా హాజరైనారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఇలాంటి పోటీలు ప్రతి గ్రామంలోనూ నిర్వహించాలని, పోర్టిఫైడ్ బియ్యంపై ప్రజలందరికీ అవగాహన కలగాలని తెలిపారు. ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు అనారోగ్యమని, ఫోర్టిఫైడ్ బియ్యంతోనే ఆరోగ్యమని అవగాహన కలిగించాలన్నారు. ప్రజా పంపిణీ ద్వారా సరఫరా అవుతున్న బియ్యాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించినప్పుడే ఈ బియ్యం పక్కదారి పట్టవని అన్నారు.వెనుకబడిన జిల్లా అయిన కారణంగా ఉచితమే అయినా పౌష్టికాహారంగా ఈ బియ్యం ఉపయోగపడతాయని తెలిపారు.

ఇంచార్జ్ కలెక్టర్ మయూర్ అశోక్ మాట్లాడుతూ ఫోర్టిఫైడ్ బియ్యంలోనే విటమిన్లు, ఖనిజాలు ఉంటాయని, ఈ బియ్యం వాడిన వారికీ బలం కోసం వేరే మందులు వాడనవసరం ఉండదని తెలిపారు. జిల్లాలో రక్త హీనత అధికంగా ఉన్న నేపథ్యం లో మన జిల్లాలోనే మొదటిసారిగా ఈ బియ్యాన్ని పి.డి.ఎస్ ద్వారా సరఫరా చేయడం జరిగిందని, ప్రస్తుతం ఉచితంగా అందజేస్తున్నామని అన్నారు. ప్రతి కేజీ బియ్యానికి ప్రభుత్వం 50 రూపాయల వరకు ఖర్చు చేస్తోందని, ఈ బియ్యాన్ని తక్కువగా చూడొద్దని, తప్పక వినియోగించాలని అన్నారు. ఎన్ని రకాల వంటకాలు తయారు చేయవచ్చునో ఈ ప్రదర్శన ద్వారా అందరికీ అర్థం అవుతుందని, ఈ బియ్యాన్ని ఎవ్వరు అమ్ముకోవద్దని హితవు పలికారు.

నగర మేయర్ వి.విజయలక్ష్మి మాట్లాడుతూ ఇదే బియ్యాన్ని పాలిష్‌పెట్టి బయట అధిక ధరలకు అమ్ముతున్నారని, సన్న బియ్యం అని ఎక్కువ ధర పెట్టి బలంలేని బియ్యాన్ని తింటున్నారని తెలుసుకోవాలని అన్నారు. పాతకాలపు వంట కాలన్నీ ఈ రోజు ప్రదర్శనలో రుచి చూసామని, వీటి వలన ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డి.సి.ఎం.ఎస్ ఛైర్పర్సన్ డా. భావన, డిప్యూటీ మేయర్ లయ యాదవ్, ఎ.ఎం.సి ఛైర్పర్సన్ భార్గవి ప్రసంగించారు. డి.ఎస్.ఓ మధుసూదన్ రావు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ మీనా కుమారి, మెప్మ పిడి సుధాకర్, ఆర్.డబ్లు.ఎస్. ఎస్.ఈ ఉమా శంకర్, తదితరులు పాల్గొన్నారు.

పోటీలలో గెలుపొందిన వారికి అతిధుల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. న్యాయ నిర్ణేతలుగా పౌర సరఫరాల జిల్లా మేనేజర్ మీనా కుమారి, ఐ.సి.డి.ఎస్. పి.డి శాంతకుమారి, డి.ఆర్.డి.ఎ ఎ.పి.డి సావిత్రి, వ్యవసాయ శాఖ ఎ.డి అన్నపూర్ణ, సీడ్ కార్పొరేషన్ మేనేజర్ పద్మ, డివిజనల్ పి.ఆర్.ఓ జానకమ్మ వ్యవహరించారు.

# బాలల హక్కులను ఉల్లంఘన కాకుండా చూడాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** బాలల హక్కులను ఉల్లంఘన కాకుండా చూడాలని జాయింట్ కలెక్టర్ కే ఎస్ విశ్వనాథన్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బాలల న్యాయ చట్టం సమీక్ష జాయింట్ కలెక్టర్ కే ఎస్ విశ్వనాథన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ బాలలను తీర్చిదిద్దే విషయంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, బాలల హక్కుల ఉల్లంఘన కాకుండా చూడాలని కోరారు. వివిధ శాఖల పనితీరును సమీక్షించి తగిన సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో ఎం.శరత్ బాబు, డిస్ట్రిక్ట్ ప్రొబేషన్ అధికారి, జువనైల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్, డీసీపీ క్రైమ్, సి.డబ్ల్యు సి సభ్యులు, జె.జె.బి సభ్యులు, పీడీ ఐసిడిఎస్, గర్ల్స్ హెూమ్ పర్యవేక్షణా ధికారి తదితర అధికారులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ తో షర్మిల భేటి- పార్టీ విలీనంపై చర్చ



**న్యూఢిల్లీ:** వైఎస్సార్ టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ఉన్నారు.

తన పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేసే దిశగా ఆమె వడివడిగా అడుగులు వేస్తున్నట్టు తెలుస్తోంది. బెంగుళూరు నుంచి ఢిల్లీ వచ్చిన షర్మిల కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో పాటు పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో భేటి కానున్నట్టు సమాచారం. పార్టీ విలీనంపై వీరిద్దరితో తొలిదశ చర్చలు నిర్వహిస్తారని తెలుస్తోంది. వీరిద్దరితో భేటి అనంతరం పార్టీ విలీనంపై చర్చలు ఓ కొలిక్కి వచ్చే అవకాశం ఉందని సమాచారం.

కాంగ్రెస్‌లో షర్మిల పార్టీ విలీనం కానున్నట్లు తెలుస్తోంది. ఈ వారంలో కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ సమక్షంలో చేరేందుకు షర్మిల సిద్ధమయ్యారు.

ఎలాంటి షరతులు లేకుండానే విలీనానికి షర్మిల గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తాజాగా వార్తలు అయితే వచ్చాయి. ఇప్పటికే కార్యకర్తలు, నేతల అభిప్రాయాలను ఆమె తీసుకున్నట్టు తెలుస్తోంది. విలీనం అయ్యాక పాలేరు నుంచి షర్మిల బరిలోకి దిగనున్నారని కూడా ప్రచారం జరుగుతోంది. అయితే కాంగ్రెస్, వైఎస్సార్‌టీపీ అధికారికంగా ఇంకా తేదీని ఖరారు చేయలేదు.

గతంలో వైఎస్ జయంతి సందర్భంగా షర్మిల పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేసేందుకు సిద్ధమయ్యారంటూ రకరకాల వార్తలు వచ్చాయి. ఇడుపులపాయకు సోనియాతో పాటు రాహుల్ గాంధీ వస్తున్నారని అప్పట్లో ఊహాగానాలు వినిపించాయి.

అయితే అది ముందుకు సాగలేదు. ఎట్టకేలకు ఈ వారంలో షర్మిల పార్టీకి సంబంధించిన విషయంలో కీలకమైన పరిణామం చోటుచేసుకోబోతోంది. కాగా గతంలో రేవంత్ వర్గం షర్మిల పార్టీని విలీనం చేసే అంశాన్ని వ్యతిరేకించారని, మరికొంతమంది షర్మిల రాకను స్వాగతిస్తున్నామని చెప్పి రకరకాల వార్తలు వచ్చాయి.

ఏదీ ఏమైనప్పటికీ ఈ వారంలో షర్మిల తన పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేసే అవకాశమున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

# జగన్‌కు చిత్తశుద్ధి ఉంటే బీసీలను టీటీడీ చైర్మన్‌గా నియమించాలి : భీమరశెట్టి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్లుగా తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బీసీలకు ప్రాధాన్యత ఇచ్చేదని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక తమ సామాజిక వర్గానికి తప్ప బీసీలకు ఎటువంటి ప్రాధాన్యత లభించలేదని తెలుగుదేశం పార్టీ టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి భీమరశెట్టి శ్రీనివాస రావు అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కాగిత వెంకట్రావు, చదలవాడ కృష్ణమూర్తి, పుట్టా సుధాకర్ యాదవ్‌లను టీటీడీ చైర్మన్లుగా తెలుగుదేశం ప్రభుత్వం నియమించి బీసీలకు న్యాయం చేసిందన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తమ కుటుంబాలకు, రెడ్డి సామాజిక వర్గానికి టీటీడీ పదవులను కట్టబెడుతున్నారని విమర్శించారు. అందుకు నిదర్శనం తిరిగి భూమాన కరుణాకర్ రెడ్డిని నియమించడమేనని ఆయన అన్నారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి సుబ్బిరామిరెడ్డిని, ఈ కరుణాకర్ రెడ్డిని చైర్మన్‌గా నియమించారన్నారు. జగన్మోహన్ రెడ్డి తన పినతండ్రి వైవి సుబ్బారెడ్డిని రెండు పర్యాయాలు చైర్మన్‌గా నియమించారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో బీసీల్లో ఆ పదవికి అర్హులైన వారు లేరా అని ప్రశ్నించారు. బీసీలకు టీటీడీ చైర్మన్ పదవి ఎందుకు ఇవ్వలేదో సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదేనా సామాజిక న్యాయం అని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. బీసీలకు కుల కార్పొరేషన్లు, మార్కెట్ కమిటీలు తప్ప టీటీడీ వంటి రాష్ట్రస్థాయి పదవులు అందని ద్రాక్షపల్లేనా అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఏపీఐఐసీ చైర్మన్గా కృష్ణయ్య యాదవ్ తుడా చైర్మన్‌గా నరసింహ యాదవ్ ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్‌గా త్వరలో వర్ల రామయ్యలకు కీలక పదవులు ఇచ్చి బడుగుబలహీన వర్గాల వారిని గౌరవించిందన్నారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం సొంత వర్గాన్ని నింపుకోవడం బీసీలను అణగదొక్కడం కాదా అని ఆయన అన్నారు. జగన్మోహన్ రెడ్డికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న టిటిడి చైర్మన్‌గా బీసీలను నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. టీటీడీ చైర్మన్ పదవి బీసీలకు ఇచ్చి సామాజిక న్యాయం చేసేది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని శ్రీనివాసరావు అన్నారు. తెలుగుదేశం పార్టీ తోనే సామాజిక న్యాయం సాకారం అవుతుందని ఆయన అన్నారు. జగన్మోహన్ రెడ్డి బీసీలకు చేస్తున్న అన్యాయాన్ని సహించేది లేదని వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పి బీసీల సత్తా ఏంటో చూపిస్తామన్నారు.

# జిల్లాలో 37,871 సంఘాలకు రూ 54.79 కోట్లు విడుదల



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో 37,871 సంఘాలకు రూ. 54.79 కోట్లు విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి తెలిపారు. శుక్రవారం ముఖ్యమంత్రి డాక్టర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నుండి విడుదల చేసిన కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని అధికారులు ఎస్ హెచ్ జి మహిళలు అనకాపల్లి కలెక్టర్ కార్యాలయం నుండి ఆయన తిలకించారు.రాష్ట్ర వ్యాప్తంగా అర్హత గల 9.48 లక్షల స్వయం సహాయక సంఘాలలోని 1,05,13,365 మంది అక్కచెల్లెమ్మలు బ్యాంకులకు కట్టవలసిన రూ.1,353 కోట్ల వడ్డీని వారి తరపున పొదుపు సంఘాల అక్కచెల్లెమ్మల బ్యాంకు ఖాతాల్లో 3 ఈరోజు ముఖ్యమంత్రి బ్యాంకు ఖాతాలో నమోదు చేస్తూ బటన్ నొక్కారు. ఆ కార్యక్రమం తర్వాత జిల్లా కలెక్టర్ ఎస్ హెచ్ జి మహిళలకు చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్ పర్సన్ బి వరాహ సత్యవతి, డి ఆర్ డి ఏ పిడి లక్ష్మీపతి, మెప్మా పీడీ సరోజినీ జిల్లాలోని స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక స్వావలంబనే సిఎం ధ్యేయం



విజయనగరం: మహిళల ఆర్థిక స్వావలంబనే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి మహిళల కోసం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని, జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. ఇచ్చిన మాటను అక్షరాలా అమలు చేసిన ఘనత ఆయనకే దక్కిందని కొనియాడారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం జరిగిన సున్నా వడ్డీ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని, మహిళా సంఘాలకు చెక్కును అందజేశారు.

ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో, తన సుదీర్ఘ పాదయాత్ర ద్వారా మహిళలు, సామాన్య ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకొని, అధికారంలోకి వచ్చిన వెంటనే వాటి పరిష్కారానికి పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని చెప్పారు. దీనిలో భాగంగానే మహిళలను రుణవిముక్తుల్ని చేస్తూ, వారికి ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ పథకాన్ని అమలు చేయడమే కాకుండా, వారు చెల్లించిన వడ్డీని తిరిగి చెల్లిస్తూ, వైఎస్ఆర్ సున్నా వడ్డీ పథకాన్ని కూడా ప్రతిఏటా అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ డబ్బుతో మహిళలు చిన్నచిన్న స్వయం ఉపాధి యూనిట్లను ఏర్పాటు చేసుకొని, ఆర్థికంగా అభివృద్ధిని సాధిస్తున్నారని చెప్పారు. మహిళలకు ముఖ్యమంత్రిపై అపార నమ్మకం ఉందని, తీసుకున్న రుణాలను 98 శాతం మంది సక్రమంగా చెల్లిస్తూ, సున్నా వడ్డీ పొందుతున్నారని అన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ముఖ్యమంత్రికి మహిళలంతా అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.

**5,06,937 మందికి రూ.61.20 కోట్ల సున్నా వడ్డీ జమ**

నవరత్నాలలో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన రెడ్డి, మహిళలకు నాలుగో విడత సున్నా వడ్డీ విడుదల చేశారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో బటన్ నొక్కి, జిల్లాలోని 45,060 మహిళా సంఘాలకు చెందిన సుమారు 5,06,937 మందికి, డాక్టర్ వైఎస్ఆర్ సున్నా వడ్డీ పథకం కింద రూ.61.20 కోట్లను వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేశారు. వీరిలో గ్రామీణ ప్రాంత మహిళలు 4,30,291 మందికి రూ .49.72 కోట్లు, పట్టణ ప్రాంతాల్లోని మహిళలు 76,646 మందికి రూ.11.48 కోట్లు జమ చేశారు. దీంతో ఇప్పటి వరకు జిల్లాలోని పొదుపు మహిళల ఖాతాల్లో మొత్తం నాలుగు విడతలుగా కలిపి రూ.160.71 కోట్లు చెల్లించారు.

జెడ్‌పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, జిల్లా ఇంఛార్జి కలెక్టర్ మయూర్ అశోక్, ఎమ్మెల్సీలు డాక్టర్ పి.సురేష్ బాబు, ఇందుకూరి రఘురాజు, నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ లయా యాదవ్, డిఆర్‌డిఎ పిడి ఎ.కళ్యాణ చక్రవర్తి, మెప్మా పిడి సుధాకర రావు, జిల్లా సమాఖ్య ప్రతినిధులు, వైఎస్సార్ క్రాంతి పథం అధికారులు, సిబ్బంది, పొదుపు సంఘాల మహిళలు పాల్గొని, ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా తిలకించారు.

# తారు రోడ్డు పూర్తి చేయాలి



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** అరకువేలి మండలం మాదల పంచాయతీలో గల మజ్జివలస జంక్షన్ నుంచి దాబుగుడ వరకు 3 కిలోమీటర్లు తారు రోడ్డు మంజూరు చేయడం జరిగింది. రోడ్డు మంజూరై సంవత్సరం గడిచినా రోడ్డు పనులు జరగడం లేదు. ట్రైబల్ డిపార్ట్మెంట్ అధికారులకు రోడ్డు పనులు పూర్తి చేయించాలని వినతిపత్ర రూపంలో తెలియజేశారు. రోడ్డు పనులు చేయకుండా మొండిగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్ పైన చర్యలు తీసుకోవాలి అని వారు అధికా రులను కోరారు.

కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వలన రోడ్డు పనులు జరగటం లేదు. కాంట్రాక్టర్ రోడ్డు పనులు ప్రారంభిస్తానని సంవత్సరం మొత్తం గడిపేసాడు కానీ ఇప్పటివరకు రోడ్డు పనులు మొదలుపెట్టలేదని, ఇటువంటి కాంట్రాక్టర్‌ని తొలగించి కొత్త కాంట్రాక్టర్‌ని నియమించి రోడ్డు పనులు పూర్తి చేయాలని విన్నవించుకుంటున్నారు. పివిటీజీ గిరిజన జాతికి చెందిన గిరిజను లు నివసిస్తున్న గ్రామాల కు కనీసం రోడ్డు సదుపాయం లేకపోవడం చాలా బాధాకరం. ఆరోగ్య సమస్య వచ్చినప్పుడు ఆస్పత్రికి వెళ్లాలన్నా తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు, 108 వాహనాలు కూడా ఈ గ్రామాలకు వెళ్లలేని పరిస్థితి లో ఈ మట్టి రోడ్డు తయారయింది. రోడ్డు, విద్య, వైద్యం అందక సతమతమవుతున్నారు. కనీసం మౌలిక సదుపాయం లేక వైద్య సదుపాయం అందక అనేక సార్లు అనారోగ్యంతో సతమతమవుతూ బాధపడుతున్నారు.

ఆదిమ జాతి గిరిజనులు. మంజూరైన రోడ్డు పూర్తి చేసి ప్రభుత్వం ఆదుకోవాలని, రోడ్డు పనులు చేయకుండా మొండిగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్‌ను తొలగించి కొత్త కాంట్రాక్ట్ నియమించాల ని ఆదివాసి గిరిజన సంఘం అధ్వర్యం లో గ్రామస్తులు మట్టి రోడ్డులో నిరసన చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శి పి. రామన్న, ఎస్ఎఫ్ఐ నాయకులు కె. రమేష్, ఆదివాసి గిరిజన సంఘం పంచాయతీ నాయకులు కె.ప్రసాద్, పి. రాము, ఎస్.గుండ్ర, పి.రామ్, మాజీ వార్డ్ మెంబర్, ఎస్. సోన్ను తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎన్ టి పి సిలో కార్మికులు, ఉద్యోగులకు భద్రత కల్పించి, ప్రమాదాలు నివారించాలి




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఎన్‌టిపిసిలో కార్మికులు, ఉద్యోగులుకు భద్రత కల్పించి, ప్రమాదాలు నివారించాలి డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ అనకాపల్లి జిల్లా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం అనకాపల్లి పట్టణం లో నిరసన తెలిపారు ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ కోన. లక్ష్మణ మాట్లాడుతూ ఎన్‌టిపిసి ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు

ఎన్టిపిసి లో చిమ్ని వర్క్ చేస్తుండగా బెల్ట్ తెగిపోయి పడిపోయి చనిపోయిన ముగ్గురు మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు చొప్పున చెల్లించాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్టీపిసిలో తరచూ పారిశ్రామిక ప్రాంతంలో జరుగుతున్న ప్రమాదాలపై సమగ్ర విచారణ జరిపించాలన్నారు. పరిశ్రమల మంత్రి ఉన్న జిల్లాలో, వివిధ పరిశ్రమలలో ప్రమాదాలు జరుగుతున్న కార్మికుల ప్రాణాలు గడ్డి పూచకన్నా హీనంగా చూడడం దుర్మార్గ మని, యాజమాన్యాలు ఏమాత్రం భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం దారుణమన్నారు. పరిశ్రమలో ప్రమాదాలు నిత్య కృత్యం అయ్యాయని భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం ప్రమాదాలు జరుగుతున్నాయి. ఎన్టిపిసి లో మృతి చెందిన పశ్చిమబెంగాల చెందిన ఎస్.కె ట్రిక్. వయసు 32, చాపర్ వయసు 26, వెంటనే మృతుల కుటుంబాలకు కోటి రూపాయల అందించుటతో పాటు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న వారికీ మెరుగైన ఉచిత వైద్యం అందించాలని అన్నారు. ప్రమాదం పై సమగ్ర విచారణ జరిపించి యాజమాన్యంపై చర్యలు తీసుకొని ప్రమాదాలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో ఓ. శ్రీనివాస్ రావు, బీ. సాంబా, మోహన్, సత్యనారాయణ, ఎమ్. శ్రీను, సి హెచ్. గంగాధర్, టి. దొరబాబు, ఆర్. ప్రసాద్, పాల్గొన్నారు.

# డైట్ లో అధునాతన విద్య ప్రమాణాలకు బోధన పద్ధతులపై సెమినార్




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక దాడి ఇన్స్టిట్యూట్ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో అధ్యాపకుల ప్రయోజనం కొరకు "అంచనా ఫలితాలు పొందేందుకు సమర్ధవంతమైన బోధన పద్ధతులపై నాణ్యమైన శిక్షణ కార్యక్రమం" అనే అంశంపై నేక్ వారి స్పాన్సర్షిప్ లో రెండు రోజుల సెమినార్ ప్రారంభం అయింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమమునకు ముఖ్య అతిధులుగా కాకతీయ యూనివర్సిటీ వరంగల్ ప్రొఫెసర్ జి. అచ్చయ్య, డైరెక్టర్ అకాడమిక్ ప్లానింగ్, జె.యెన్.టి.యు, గురజాడ విశ్వవిద్యాలం ప్రొఫెసర్ కె .చంద్ర భూషణ రావు , ఆంధ్ర యూనివర్సిటీ అనుబంధ అధ్యాపకులు ప్రొఫసర్ చల్లా నరసింహం విచ్చేశారు. ముందుగా ప్రొఫెసర్ జి.అచ్చయ్య జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం ప్రిన్సిపాల్ వైకుంత రావు ప్రసంగిస్తూ, నేక్ యొక్క ప్రాముఖ్యత "అంచనా ఫలితాలను పొందేందుకు బోధనా పద్ధతులు" అనే అంశంపై రెండు రోజుల సెమినార్ ప్రాయోజితం చేస్తుందని ప్రతి అభ్యాసకుడు మరియు అధ్యాపకులు ఈ రెండు రోజుల సెమినార్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సెమినార్ అంతటా వారి క్లాస్ రూమ్ లెర్నింగ్ మరియు టీచింగ్ క్లాసులలో వీలైనంత సూక్ష్మంగా గ్రహించిన వ్యూహాలు , పద్ధతులు అంశాలపై చర్చించారు. మొదటి రోజు సెమినార్లో, "హొలిస్టిక్ టీచింగ్ అండ్ లెర్నింగ్ మెథడ్స్" అనే టాపిక్ పై ప్రొఫెసర్ జి. అచ్చయ్య మాట్లాడుతూ ఒక అభ్యాసకుడికే కాకుండా ప్రతి విద్యావేత్తకు కూడా సరైన విద్యా పాఠ్యాంశాల్లో టాపిక్ యొక్క ప్రాముఖ్యతను వివరించడం ప్రారంభించారు. ప్రొఫెసర్ కె.చంద్ర భూషణ రావు మాట్లాడుతూ విద్యారంగంలోని గొప్ప ప్రముఖుల యొక్క అనేక ఉల్లేఖనాలను ఉటంకిస్తూ సంపూర్ణ బోధన యొక్క సాహిత్యపరమైన అర్థాన్ని విశదీకరించడం కొనసాగించాడు. హొలిస్టిక్ ఎడ్యుకేషన్ అనేది బోధనకు సమగ్రమైన విధానం అని ఆయన వ్యాఖ్యానించారు, ఇక్కడ విద్యావేత్తలు విద్యార్థుల భావోద్వేగ, సామాజిక, నైతిక, విద్యా మరియు ఆధ్యాత్మిక అవసరాలను సమగ్ర అభ్యాస ఆకృతిలో పరిష్కరించడానికి ప్రయత్నిస్తారు. సానుకూల పాఠశాల వాతావరణాలపై దృష్టి సారించడం మరియు విద్యార్థులకు పూర్తి-చైల్డ్ సపోర్టులు (విద్యాపరమైన మరియు నేక్ అకాడమిక్ అవసరాలకు మద్దతు ఇచ్చే సేవలు, సపోర్ట్‌లు అని కూడా పిలుస్తారు)

ప్రొఫెసర్ కె.చంద్ర భూషణ రావు మాట్లాడుతూ బ్లూమ్స్ టాక్సానమీ అనేది విద్యార్థుల విద్యా విషయాలు సామాజిక అవసరాలపై దృష్టి సారించే బోధనకు ఒక విధానం అని ఆయన అన్నారు. అధ్యాపకులు వారి జీవితంలోని సవాళ్లను ఎదుర్కొనే సరైన పద్ధతులను వారికి బోధించడం ద్వారా వారి విద్యా అవసరాలను తీర్చడానికి ప్రయత్నిస్తారు. మనస్సు, ఆత్మ మరియు శరీరాన్ని కలిగి ఉన్న అభ్యాసకుడి యొక్క అన్ని అంశాలను నిమగ్నం చేయడానికి వారు ప్రయత్నిస్తారని అతను ఆశ్చర్యపోయాడు. నాలుగు డొమైన్లలో (పద్ధతులు) నైపుణ్యం పురోగతి అవసరమని అతను నొక్కి చెప్పాడు. అకాడమిక్ డీన్ డాక్టర్ కే.పార్వతి విభాగాధిపతులు డాక్టర్ కే.సుజాత, డాక్టర్. ఏ.స.ల.కే.గోపాలమ్మ, డాక్టర్ పి పూర్ణ ప్రియ, డాక్టర్ పి.బి.రామ్ కుమార్, ఎన్ .రాము ఆంధ్ర ప్రదేశ్ పరిధిలోని ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# ట్రెండ్ మార్చిన ఏసీబీ! సినీ ఫక్కీలో లంచావతారం పట్టివేత



**కనిగిరి:** ప్రకాశం జిల్లా కనిగిరిలోని కపిల సెంటర్‌లో నడిరోడ్డుపై కలకలం రేగింది. కొంతమంది వ్యక్తులు వీఆర్వో వేణుగోపాల్‌రెడ్డిని పట్టుకుని తీసుకొచ్చారు. నడిరోడ్డుపై ఓ స్టూలు ఉంచి దానిపై ఉంచిన నీటి గ్లాసులో వీఆర్వో చేతులను ముంచారు. వీఆర్వో చేతులు ఎరుపు రంగుకు మారడంతో అతడ్ని తమ అదుపులోకి తీసుకున్నారు. ఏం జరుగుతుందో తెలియన చుట్టుపక్కల జనం గుమిగూడారు. ఏం జరుగుతుందో మాకు తెలియాలి అంటూ ఆరా తీశారు. విషయం తెలుసుకున్నాక అందరూ ఒక్కసారిగా అవాక్కయ్యారు. ఇదంతా ఏసీబీ అధికారులు వేసిన ట్రాప్‌గా గుర్తించి అమ్మమ్మ నడిరోడ్డుపైనే లంచం తీసుకుంటున్నావా? అంటూ వీఆర్వోను చూసి ముక్కున వేలేసేకున్నారు. కనిగిరి మండలం ఏరువారిపల్లికి చెందిన వీఆర్వో వేణుగోపాల్‌రెడ్డి హాజీపురం గ్రామానికి చెందిన లక్ష్మిరెడ్డికి చెందిన పొలం తాలూకూ పాస్‌బుక్ ఇవ్వడానికి 20 వేలు లంచం డిమాండ్ చేశాడు. తన పాస్ బుక్ తనకు ఇవ్వడానికి లంచం ఎందుకు ఇవ్వాలన్న కారణంగా లక్ష్మిరెడ్డి ఒంగోలులోని ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. దీంతో ముందుగా వేసుకున్న పథకం ప్రకారం ఏసీబీ అధికారులు వలపన్నారు. కనిగిరి తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన ఏరువారిపల్లి వీఆర్వో వేణుగోపాల్‌రెడ్డి లంచం డబ్బులు తీసుకునేందుకు పట్టణంలోని కపిల సెంటర్‌కు రావాల్సిందిగా లక్ష్మిరెడ్డిని కోరాడు. దీంతో లక్ష్మిరెడ్డి కపిల సెంటర్‌కు చేరుకున్నాడు.

అదే ప్రాంతంలో రహస్యంగా మాటువేసిన ఏసీబీ అధికారులు సమయం కోసం వేచి చూశారు. లక్ష్మిరెడ్డి దగ్గర 20 వేలు లంచం తీసుకుంటుండగా దాడి చేసి వీఆర్వో వేణుగోపాల్‌రెడ్డిని పట్టుకున్నారు. వెంటనే అతడి చేతులను పట్టుకుని అక్కడే రోడ్డుపై ఓ స్టూలుపై నీళ్ళల్లో వేణుగోపాల్‌రెడ్డి చేతులను ముంచారు. అప్పటికే డబ్బులకు పౌడర్ అంటించి పంపిన ఏసిబి అధికారులకు వీఆర్వో చేతులు ఎరుపు రంగుకు మారడంతో అతడు లంచం తీసుకున్నట్టు రెడ్ హ్యాండ్‌లను చూసి నిర్ధారించుకున్నారు. వెంటనే వేణుగోపాల్‌రెడ్డిని అదుపులోకి తీసుకుని అతని దగ్గర ఉన్న 20వేల రూపాయల లంచం డబ్బులను స్వాధీనం చేసుకున్నారు. ఇదంతా నడిరోడ్డుపై జరగడంతో ఏం జరుగుతోందన్న ఆతృతతో జనం పెద్ద ఎత్తున గుమిగూడారు. లంచావతారాలను పట్టుకున్న సమయంలో ఏం జరుగుతుందో, నడిబజార్లో పరువు ఎలా పోతుందో ఈ ఘటన ఓ ఉదాహరణ అంటూ జనం వ్యాఖ్యానించారు.

Sugar Free Fitearly | నడివయస్కులకు దివ్య శక్తి ఫిట్ ఎర్లీ | थकावट से सत्वर उपसमन फिट एर्ली
వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?
మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?
దిగులు చెందకండి.
"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.
సోయప్రొటీన్, వే ప్రొటీన్, బ్రాహ్మి, హరితకి, సీ భక్తారన్, శొంఠి, తులసి, అశ్వగంధ
తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ట వన మూలిక సమ్మిళితమైన "ఫిట్ ఎర్లీ" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరీక్షించబడి సంతృప్తి కరమైన ఫలితాలను ప్రకటించుకోబడిన ఉపాహారం



ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి
ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179
ఈ-మెయిల్: surampudi43@gmail.com
HERBINDO LABS PRIVATE LIMITED® HEALTH AND HAPPINESS
Compli
HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa,
Street No 16,
Amberpet, Hyderabad - 500013,
Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Pardwada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8885687610, VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776